నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
గురువారం
21-12-2023
పేజీలు8
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం





# త్వరలో.. ఉమ్మడి మేనిఫెస్టో

అమరావతి లేదా తిరుపతిలో ప్రకటన

విధ్వంస పాలనకు చరమ గీతం పాడాలి

విశాఖను క్రైం కేపిటల్ చేశారు

అవినీతిలో జగన్ నంబర్ 1

పోలిపల్లి నవశకం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు





2 లో



టీడీపీ జనసేన మైత్రికి

## బీజేపీ సహకారం

మార్చాల్సింది ఎమ్మెల్యేలను కాదు.. జగన్ను..!

చంద్రబాబు నేనూ అన్నీ చర్చించుకున్నాం..!

ఆంధ్రులందరికీ మేలు చేస్తామన్న పవన్

2 లో





## ఆడుదాం ఆంధ్రా పోటీలకు పూర్తి స్థాయిలో సన్నద్ధంకండి

పార్వతీపురం, డిసెంబర్20, :ఈనెల26వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు పూర్తిస్థాయిలో సన్నద్ధతతో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల నిర్వహణపై జిల్లా కలెక్టర్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి ఫిబ్రవరి 10వ తేది వరకు 47 రోజుల పాటు ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు జరగనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ఇమిడివున్న ప్రతిభను వెలికి తీయడానికి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మట్టి లోని మాణిక్యాలను గుర్తించి తగిన ప్రోత్సాహం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. విద్యతోపాటు శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు దోహదపడతాయని తెలిపారు. గ్రామ సచివాలయం, మండల, నియోజక వర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రికెట్, వాలీ బాల్, కబడ్డీ, టెన్ని క్యాయిట్, ఖో ఖో, వంటి ఐదు విభాగాలలో క్రీడా పోటీలను సందడిగా నిర్వహించాలన్నారు. గ్రామస్థాయి నుండి అవసరమైన మైదానాలు పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పటికే క్రీడా కిట్లను ఆయా గ్రామ సచివాలయాలకు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. జిల్లా స్థాయిలో 3 కే మారథాన్ నిర్వహించాలన్నారు.ఇప్పటి వరకు 1.3 కోట్ల వరకు రిజిస్ట్రేషన్ లు జరిగాయని, 34.19 లక్షల క్రీడాకారులు పోటీలో పాల్గొంటున్నారని తెలిపారు. ప్రజా ప్రతినిదులు, అధికారులు క్రీడా పోటీల నిర్వహణను పర్యవేక్షించాలని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా క్రీడా పోటీల్లో నిర్వహిస్తున్నామని




గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపే విధంగా క్రీడాకారులను ప్రోత్సహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ అర్.గోవింద రావు, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామచంద్ర రావు, జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్.ప్రేమ్ కుమార్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎస్.వెంకటేశ్వర రావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా, జగన్మోహన్ రావు, జిల్లా పంచాయితీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా రవాణా శాఖ అధికారి సి. మల్లిఖార్జున రెడ్డి, వివిధ విభాగాల శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువుల్లో మరెందరికో మీరు స్ఫూర్తికావాలి

ఆర్థిక పరిస్థితులు విద్యార్థుల చదువుకు ఆటంకం కారాదన్నదే ప్రభుత్వ లక్ష్యం

జిల్లాలో ఆరుగురు విద్యార్థులకు రూ.64.54 లక్షలు విడుదల-సివిల్స్ కు సిద్ధమవుతున్న ఆరుగురు అభ్యర్థులకు ఆర్థిక సహాయం విడుదల

**విజయనగరంబ్యూరో, డిసెంబరు 20, మేజర్న్యూస్:**కష్టపడి చదివి మంచి విశ్వవిద్యాలయాలు, ప్రపంచస్థాయి విద్యాసం స్థల్లో సీటు సంపాదిస్తే వారి ఉన్నత చదువులకు కుటుంబ ఆర్థిక పరిస్థితులు ఆటంకంగా వుండకూడదని, తమ చదువుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందనే ధైర్యం విద్యార్థుల్లో కలిగించే ఉద్దేశ్యంతోనే జగనన్న విదేశీ విద్యాదీవెన పథకాన్ని చేపట్టామని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి చెప్పారు. విదేశాల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి వర్గాల కుటుంబాల విద్యార్థుల స్ఫూర్తితో మరింతమంది విదేశీ విద్యకు అర్హత సాధించే దిశగా, ఆయా టాప్ ర్యాంకింగ్ విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థల్లో సీట్లు సాధించే కృషిచేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఉన్నత చదువులు పొందిన విద్యార్థులు తాము ఉన్నత శిఖరాలకు చేరిన తర్వాత మన రాష్ట్రాన్ని గుర్తుంచుకొని, ఇక్కడి వారికి ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నం చేయాలన్నారు. విదేశీమిగతా 2లో




## జనం సంక్షేమం.. జగనన్న ధ్యేయం



**నరసన్నపేట,డిసెంబర్ 20 మేజర్న్యూస్:**నరసన్నపేట మండలం చిక్కాలవలస సచివాలయం పరిధి సుందరాపురం గ్రామంలో బుధవారం ఉదయం గడపగ డపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మిగతా 2లో

## ఆడుదాం ఆంధ్రపై ముఖ్యమంత్రి సమీక్ష

**పాల్గొన్న జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, జాయింట్ కలెక్టర్**

విశాఖపట్నం, డిసెంబర్ 20,మేజర్న్యూస్: ఈ నెల 26 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమ నిర్వహణపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో సమీక్షించారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్రీడల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. గ్రామ, సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరిగే ఈ పోటీల్లో వాలంటీరు నుంచి జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధుల వరకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆడుదాం ఆంధ్ర క్రీడలతో గ్రామాల్లో పండగ వాతావరణం కనిపించాలని పేర్కొన్నారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్



కె.ఎస్. విశ్వనాథన్, జడ్పీ సీఈవో ఎం. పోలినాయుడు, డీఎస్డీవో జూన్ గాలియెట్ ఇతర అధికారులు భాగస్వామ్యమయ్యారు.

## విశాఖలో అపూర్వ సమ్మేళనానికి ఏర్పాట్లు పూర్తి

ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్ రెడ్డి



6 లో

# త్వరలో.. ఉమ్మడి మేనిఫెస్టో



విశాఖపట్నం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్ :యువగళం పాదయాత్రపై కూడా దండ యాత్ర చేసిన సైకో జగన్‌ను ఎంత త్వరగా అయితే అంత త్వరగా సాగనంపాలని మాజీ సీఎం, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. చాలామంది పాదయాత్ర చేశారని. కానీ పాదయాత్రపై దండయాత్ర మాత్రం ఎవరూ చేయలేదన్నారు. యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా నవశకం పేరిట పోలిపల్లిలో బుధవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో హాజరైన లక్షలాది మంది ప్రజలను ఉద్దేశించి ఆయన సుదీర్ఘ ప్రసంగం చేశారు. గతంలో తానుకుడా పాదయాత్ర, బస్సు యాత్రలు చేశానని, ఈ సైకో సీఎం జగన్ మాత్రం యువగళం పాదయాత్రపై దండయాత్ర చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో ఒక్క పరిశ్రమ, ఒక్క ఉద్యోగమే కాదు..హామీ ఇచ్చిన జాబ్ క్యాలండర్ కూడా ఈ ప్రభుత్వం నెరవేర్చలేకపోయిందని బాబు మండిపడ్డారు. జనసేనాని పవన్ కళ్యాణ్ మద్దతుతో టీడీపీ ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని బాగుచేస్తుందన్నారు. భోగాపురం ఎయిర్ పోర్ట్‌కు తాను శంకుస్థాపన చేస్తే ఈ ప్రభుత్వం ఇప్పటికీ పూర్తి చేయలేకపోయిందని ఆరోపించారు. పరిశ్రమలన్నీ పోయాయని, ఉత్తరాంధ్రలో నీటి పారుదల ప్రాజెక్టులన్నీ ఆగిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడ మీద కత్తి పెట్టి ప్రజల ఆస్తుల్ని లాగేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ ఒకప్పుడు ఆర్థిక రాజధాని అని. ఇప్పుడది గంజాయి రాజధానిగా మారిపోయిందన్నారు. రాష్ట్రంలో జగన్ ది రివర్స్ పాలన అని, విధ్వంశ పాలన అని దుయ్యబట్టారు. ఇప్పుడు మనం కలవకపోతే..వైసీపీ వ్యతిరేక ఓటు చీలిక ముందే మన పొత్తు అవసరం అని పవన్ కళ్యాణ్ చెప్పడం అభినందనీయమన్నారు. జగన్ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, హైదరాబాద్‌ను సంపద ప్రాంతంగా చేశానని, మన రాజధాని ఏదంటే చెప్పలేకపోతున్నారని విమర్శించారు. జగన్ మూడు ముక్కలాట ఆడారని, అమరావతిని ధ్వంశం చేశారని, హుద్ హుద్ సమయంలో ఇక్కడే ఉండి విశాఖను బాగు చేశానని గుర్తు చేశారు. రుషికొండను గుండు చేసేశారని, పోలవరం 2020కే పూర్తి కావాలని అదీ పోయిందన్నారు. అది పూర్తయితే ఈ రాష్ట్రానికి నీటికి డోకా ఉండేది కాదన్నారు. ప్రత్యేక హెూదా, రైల్వే జోన్, మద్యపాన నిషేధం, సీపీఎస్ రద్దు అన్నీ ఆటకెక్కి పోయాయని ఆరోపించారు.

**జగన్ పాలనలో బాదుడే బాదుడు...!**

జగన్ పాలనలో ధరలన్నీ పెరిగిపోయాయని, బాదుడే బాదుడు అని చంద్రబాబు అన్నారు ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ నష్టపోయారని, ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై కేసులు పెడుతున్నారని, మెడ మీది కత్తి పెట్టి అన్ని సాధిస్త్యున్నరని తెలిపారు. పదవులు, అధికారం కోసం కాదని, ఈ రాష్ట్రంలో అభివృద్ధి కోసమే తాము పని చేస్తున్నామన్నారు. ప్రతిపక్ష పార్టీలకు మీటింగ్ లు పెట్టుకుంటే వైసీపీ స్థలం కూడా ఇవ్వడం లేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలపైనా వివరించారు. ఐదు సంవత్సరాల్లో 20లక్షల మందికి ఉద్యోగలిస్తామని, అందరికీ చదువు



అందుతుందని, వ్యవసాయాన్ని గాడిలో పెడతామని, రైతులకు ఏడాదికి రూ.20వేలు ఇస్తామని, బీసీ రక్షణ చట్టం తెస్తామని, అందర్నీ ఆదుకుంటామని బాబు చెప్పారు. ప్రతి ఇంటికీ తాగు నీరిస్తామని, ప్రజలు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని, వచ్చేది టీడీపీ, జనసేన ప్రభుత్వమేనని తెలిపారు. రాజకీయాల్లో జగన్‌కు అర్హత లేదన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని గతంలో తానెప్పుడూ చూడలేదన్నారు. ఏపీలో ఆడపిల్లలకు రక్షణ ఉండాలంటే వైసీపీ విముక్తి రాష్ట్రం కావాలని, ఐదేళ్లలో ఎంతో నష్టపోయామని, త్వరలో ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటిస్తామని, రాష్ట్రంలో ఓట్ల దొంగలు పడ్డారని, రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయిందని, జగన్ అవినీతిలో నంబర్ వన్ అన్నారు. జగన్ కథ ముగిసినట్టేనన్నారు. యువగళం యాత్ర విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలన్నారు. తుఫాన్ కి పంట నష్టం వస్తే కనీసం పట్టించుకోలేదని, ఒకప్పుడు ఉద్యోగులంటే తాము భయపడే వారని, ఇప్పుడు ఏసీబీ కేసుల పేరిట బెదిరిస్తున్నారన్నారు. జనసేన, టీడీపీ పొత్తు ఒక చారిత్రకమని, జగన్ సినిమా అయిపోయిందని, వైసీపీది మునిగిపోతున్న నావ అన్నారు. ఇకపై తాము తీసుకున్న నిర్ణయాలపై జనసైనికులు, టీడీపీ కార్యకర్తలు ఉమ్మడిగా పనిచేయాలన్నారు. వైసీపీకి ఓటేస్తే ఈ రాష్ట్రం నాశనమె పోయినట్టేనన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు, జనసైనికులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. "గతంలో విశాఖ ఆర్థిక రాజధానిగా ఉండేది. ప్రస్తుతం విశాఖ గంజాయికి రాజధానిగా మారింది. రాష్ట్రంలో విధ్వంస పాలనకు జగన్ నాంది పలికారు. ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కు వెళ్లింది. వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్‌గా మారాలి. అమరావతిని సర్వనాశనం చేసి మూడు ముక్కలాట ఆడారు. రుషికొండను బోడిగుండుగా మార్చారు. సీఎం విల్లా కోసం రూ.500 కోట్లు ఖర్చుపెట్టారు. త్వరలో ఉమ్మడి మేనిఫెస్టో తయారు చేస్తాం. అమరావతి, తిరుపతిలో సభలు నిర్వహిస్తాం. అమరావతి లేదా తిరుపతి సభలో మేనిఫెస్టో ప్రకటిస్తాం. ఇప్పటికే మహాశక్తి కార్యక్రమానికి శ్రీకారం చేపట్టాం. 20 లక్షల మందికి ఉపాధి కల్పన బాధ్యత తీసుకుంటాం. నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భృతి అందిస్తాం. అన్నదాత కార్యక్రమం ద్వారా రైతులకు ఆర్థికసాయం. బీసీల కోసం రక్షణ చట్టం తీసుకువస్తాం. అగ్రవర్ణాల పేదలను ఆర్థికంగా ఆదుకుంటాం. కురుక్షేత్ర యుద్ధంలో వైసీపీ ఓటమి ఖాయం".. అంటూ చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు, చినరాజప్ప,ఉండవిల్లి శ్రీదేవి, కళా వెంకట్రావు, గంటా శ్రీనివాసరావు, గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, పల్లా శ్రీనివాస్, అయ్యన్నపాత్రుడు, బండారు సత్యన్నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ జనసేన మైత్రికి బీజేపీ సహకారం

విశాఖపట్నం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్ :తనకు రాని అదృష్టం పాదయాత్ర రూపంలో నారా లోకేష్‌కు వచ్చిందని జనసేనాని పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ అన్నారు. యువగళం పాదయాత్ర జగన్ చేసిన యాత్ర లాంటిది కాదని, అది ఈ రాష్ట్రంలోని కష్టాల్ని తెలుసుకున్న యాత్ర అని జనసేనాని పవన్ కొనియాడారు. పోలిపల్లి నవశకం సభలో ఆయన మాట్లాడుతూ 2024లో మన ప్రభుత్వం వస్తున్నదని, జగన్ ను ఇంటికి పంపిద్దామన్నారు. మార్చాల్సింది ఎమ్మెల్యేల్ని కాదని, జగన్ ని అని నొక్కి వక్కాణించారు. ఆయనికి ఎదురు తిరిగితే కేసులు పెట్టడం, చంద్రబాబును జైలుకు పంపించడం తనను ఎంతగానో బాధ కల్గించిందన్నారు. మహిళల్ని నీచంగా, కించపరిచేలా వైసీపీ నేతలు వ్యవహరించారన్నారు. ఏడాది లో 10వేల మంది మహిళలు అదృశ్యమైపోయారంటే పరిస్థితి ఏంటో ఊహించుకోవచ్చన్నారు. ఇంట్లో తల్లి, చెల్లిని పట్టించుకోలేని ముఖ్యమంత్రి ఈ రాష్ట్ర మహిళల్ని ఎలా ఆదుకుంటారని ప్రశ్నించారు. తాను ఏది మాట్లాడినా ఆధారాలతోనే మాట్లాడతానన్నారు. ఇంకోసారి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ రాష్ట్రంలో ఇంకెవరూ ఉండరని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ వ్యతిరేక ఓట్లన్నీ ఒకే తాటిపైకి రావాలన్నారు. గతంలో తాను ఇతర పార్టీలతో ఎందుకు కలవాల్సి వచ్చిందో పవన్ గుర్తు చేశారు. తనకు సీఎం జగన్ పై వ్యక్తిగత కక్ష లేదని, ప్రజాస్వామ్యం పడకేసిందనే తాను టీడీపీకి మద్దతు పలికానని, ఈ బంధం సుదీర్ఘ కాలం కొనసాగుతుందని పవన్ స్పష్టం చేశారు. చంద్రబాబు, తాము ఇప్పటికే అనేక అంశాలపై మాట్లాడుకున్నామని, త్వరలో అన్ని రంగాలకు మేలు చేకూరేలా ఉమ్మడి కార్యాచరణ ప్రకటిస్తామని పవన్ హామీ ఇచ్చారు. తాను ఆశించిందల్లా 5 కోట్ల ఆంధ్రులకు మేలు కలగాలని మాత్రమేనని, తన మైత్రి వృధా కాదన్నారు. హాలో ఏపీ..వైసీపీకి బై బై.. తెలుగుదేశం..జనసేన మైత్రి కొనసాగాలని అందుకు బీజేపీ సహకరిస్తుందని మనసారా కోరుకుంటున్నట్టు పవన్ తెలిపారు.

# పోలిపల్లి...పసుపు పచ్చని జెండాల మయం...!

## నవశకం- పసుపుమయం



విశాఖపట్నం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్ : ఉత్తరాంధ్ర జిల్లాలు పసుపు పచ్చని జెండాలతో రెపరెపలాడాయి. తగరపువలస-భోగాపురం మధ్య ఉన్న ఓ చిన్న గ్రామం పోలిపల్లి పసుపుమైంది. ఉమ్మడి ఉత్తరాంధ్రా జిల్లాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో పండగ వాతావరణం నెలకొంది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు నేపథ్యంలో పోలిపల్లిలో బుధవారం నిర్వహించిన నవశకం సభ విజయంవంతమైంది. ఇటు తగరపువలస నుంచి అటు భోగాపురం వరకు ఎటు చూసినా జనసంద్రమే కనిపించింది. లక్షలాది జనం ఈ సభకు విచ్చేసి టీడీపీకి మద్దతు పలికారు. ఎత్తైన వేదికపై 600మంది కూర్చునేలా 5 వరసలు ఏర్పాటు చేశారు. చుట్టూ 120 ఎల్ఈడీ స్క్రీన్‌లు ధగధగలాడాయి. ఈ వేదిక మీద నుంచే టీడీపీ-జనసేన పార్టీల ఉమ్మడి కార్యాచరణ ప్రకటించనుండడంతో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె. అచ్చెంనాయుడు, మాజి మంత్రి గంటా శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు అదిరాయి. ముఖ్యంగా టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్, యువనేత లోకేష్ బాబు, సినీ హీరో, ఎమ్మెల్యే బాలకృష్ణ సహా ఇరుపార్టీల నేతలు రావడంతో కార్యకర్తలు ఉప్పొంగిపోయారు. 14కమిటీలు జనసందోహానికి వసతులు ఏర్పాటు చేశాయి.

# ఉన్నత చదువుల్లో మరెందరికో మీరు స్ఫూర్తికావాలి

(మొదటి పేజీ తరువాయి)

విద్యాదీవెన, సివిల్ సర్వీసెస్ అభ్యర్థులకు ఆర్థిక సహాయం విడుదల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ తన క్యాంపు కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన రాష్ట్రం నుంచి ఎక్కువ మంది సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో విజయం సాధించి అఖిల భారత సర్వీసుల్లో చేరాలనే ఉద్దేశ్యంతోనే సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్టు చెప్పారు. ప్రిలిమినరీ పరీక్ష ఉత్తీర్ణత సాధించి మెయిన్‌కు అర్హత సాధించిన వారికి రూ.1 లక్ష, మెయిన్ పరీక్ష ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు వెళ్లేవారికి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు.జగనన్న విదేశీ విద్యాదీవెన కింద జిల్లాలోని ఆరుగురు విద్యార్థుల విదేశీ విద్యకోసం రూ.64.54 లక్షలు, సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఉత్తీర్ణులై మెయిన్ పరీక్షకు హాజరవుతున్న ఆరుగురు అభ్యర్థులకు ఒక్కొక్కరికీ రూ.1 లక్ష వంతున రూ.6 లక్షలు విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న అనంతరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, డిసిసిబి ఛైర్మన్ వేచలపు చినరామునాయుడు, డి.సి.ఎం.ఎస్.ఛైర్మన్ అవనాపు భావన, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి బి.రామానందం, గిరిజన సంక్షేమ అధికారి చంద్రశేఖర్, బి.సి.సంక్షేమ సహాయ అధికారి యశోదనరావు తదితరులు పాల్గొన్నారు.పేద విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ ఉద్దేశ్యం : జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాస రావుపేద విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి విదేశీ విద్యాదీవెన పథకాన్ని చేపట్టారని జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక పరిస్థితి ఆటంకం కాకూడదన్నదే ముఖ్యమంత్రి గారి ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఒక్కో విద్యార్థి చదువుపై రూ.90 లక్షల వరకు యీ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తూ పేద విద్యార్థుల ఉన్నత విద్య కలలను సాకారం చేస్తోందన్నారు. పేద విద్యార్థులకు ఎంతో ఖరీదైన ఉన్నత విద్య అవకాశాలను కల్పిస్తూ వారి పాలిట ముఖ్యమంత్రి శ్రీ జగన్ దైవస్వరూపుడిగా నిలిచారని పేర్కొన్నారు. ఈ పథకాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి గారికి జిల్లాలోని విద్యార్థుల తల్లిదండ్రుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు చెప్పారు.సివిల్స్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుపేద కుటుంబాల అభ్యర్థులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా వారికి అవసరమైన ఆర్థిక సహాయం అందించి వారు ఎంతో విశ్వాసంతో పరీక్షలు రాసేందుకు తగిన అవకాశాలు కల్పించిన ఘనత మన ముఖ్యమంత్రిదేనని పేర్కొన్నారు.

దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన చేయని ఇటువంటి పథకాలను మన రాష్ట్రంలోనే అమలు జరుగుతున్నాయంటే మన రాష్ట్ర విద్యార్థుల అదృష్టమని చెప్పారు

# మన భవిష్యత్తు ఆశాకిరణం లోకేష్..!
## పోలిపల్లిలో అచ్చెంనాయుడు

విశాఖపట్నం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్ :ఆకాశం చిల్లు పడిందా..భూమి బద్దలైందా..అన్నట్టు లోకేష్ బాబు నవశకం సభ కనిపిస్తోందని, లక్షలాది మంది రాకతో టీడీపీ నేతలు ఉప్పొంగిపోయారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెంనాయుడు అన్నారు. పోలిపల్లిలో జరిగిన నవశకం సభలో ఆయన మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర ప్రారంభించిన నాటి నుంచి వైసీపీ ఎన్నో అడ్డంకులు సృష్టించిందన్నారు. అయినా ఎక్కడా వెరవకుండా లోకేష్ 3వేల కి.మీ పైగా పాదయాత్ర పూర్తిచేసి ప్రజల కష్టాలు తెలుసుకున్నారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్ యాత్రలు చేసినప్పుడు టీడీపీ ఎలాంటి అడ్డంకులు సృష్టించలేదని అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. మన భవిష్యత్తు ఆశా కిరణం లోకేషేనన్నారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసమే హీరో పవన్
## జనసేన నేత నాదెండ్ల మనోహర్

విశాఖపట్నం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్ :ఏపీ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకునే జనసేనాని పవన్ కళ్యాణ్ టీడీపీకి మద్దతు పలకాల్సి వచ్చిందని ఆ పార్టీ పీఏసీ అధ్యక్షులు నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. లోకేష్ ఆధ్వర్యంలో చేపట్టిన నవశకం సభలో ఆయన మాట్లాడారు. లోకేష్ బాబు చరిత్ర తిరగరాసి పాదయాత్ర చేపట్టారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న కుళ్లు, కుతంత్రాల్ని ఈ రాష్ట్ర ప్రజలు చూస్తున్నారని, చంద్రబాబు ఏపీ అభివృద్ధి కోసం ఎంతగా పని చేశారో అందరికీ తెలుసునన్నారు. వైసీపీ దుష్ట పాలనను అంతమొందించేందుకే జనసేనాని పవన్ రంగంలోకి దిగాల్సి వచ్చిందన్నారు. వైసీపీ నేతలు అబద్ధాల కోరులన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసు పరిస్థితి అందరికీ విధితమేనని, టీడీపీ నేతలు ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని, పవన్ రాక ఇప్పుడు ఎంతో అవసరం అన్నారు.

# పవన్...నేను ముక్కు సూటిగానే ఉంటాం..!
## హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ



**విశాఖపట్నం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్ :** ఏపీలో అన్నీ స్కాంలేనని, ఇసుక మాఫియా తయారైందని హిందూపురం బాలకృష్ణ ఆరోపించారు. పోలిపల్లి నవశకం బహిరంగ సభలో ఆయన ఏపీ ప్రభుత్వ తీరుపై బుధవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయం లేదు మిత్రమా సమరం దగ్గర పడింది అంటూ సినిమా డైలాగ్ లు వదిలారు. అంతం కాదు ఇది ఆరంభం అంటూ టీడీపీ జనసేన కలయిక అద్భుతం అన్నారు. తాను, పవన్ ఇద్దరూ ముక్కుసూటి మనుషులమేనన్నారు. లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్రను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ బాలకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. లోకేష్ కు వైసీపీ నేతలు ఎన్నో ఇబ్బందులు పెట్టారని, చివరకు ఆయన కుర్చీపై కూర్చుని మాట్లాడుతుంటే అదికూడా లాగేశారని మండిపడ్డారు. బాబు దూరదృష్టి అందరికీ తెల్సిందేనని, హైదరాబాద్ అభివృద్ధి ఆయన చొరవేనని కొనియాడారు. రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ తయారై0దని, ధరలు ఆకాశాన్నా0టాయని, రోడ్లే లేవని, అన్ని రంగాల్లోని వెనకబడిందని ఆరోపించారు. ఈ సైకో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎప్పుడు పోతారో అని జనం ఎదురు చూస్తున్నారన్నారు. గంజాయి ఏపీలో గుప్పుగుప్పు మంటోందని, అప్పులు 10లక్షల కోట్లు దాటాయని, అభివృద్ధి శూన్యం అని ఎద్దేవా చేశారు. శ్రీశ్రీ కవితల్ని ఉదహరించారు.

# జనం సంక్షేమం.. జగనన్న ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి,నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్చార్జ్ , నరసన్నపేట నియోజకవర్గం యువనాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.సంక్షేమ పథకాల బుక్లెట్లను లబ్ధిదారులకు అందించారు. జనం సంక్షేమము జగనన్నకే సాధ్యమని, అదే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు సాగుతున్న జగనన్నకు అండగా ఉండాలని పిలుపునిచ్చిన యువ నాయకులు కృష్ణ చైతన్య.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్, నరసన్నపేట నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# జనవృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసిపి శ్రేనులు

పాతపట్నం మేజర్ న్యూస్: డిసెంబర్ 20:జన హృదయ నేత జగనన్న కు పాతపట్నం వైసీపీ శ్రేణులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపా రు. వీరు ఈ మేరకు పాతపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారము ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించి జన్మదిన సందర్భంగా గురువారం జరగబోవు జన్మదిన వేడుకల వివరాలు తెలియజేశారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో పాతపట్నం శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి కి జగనన్న పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో జగనన్న జన్మదిన కేకులు కత్తిరించి వైసీపీ శ్రేణులు తమ అభిమాన నేత జగనన్న జన్మదిన వేడుకలు జరుపుకోవాలని నిర్ణయించారు. అందుకు గాను మండలంలో గల సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్య నాయకులు వైసిపి శ్రేణులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు ఎం శ్యామ్ సుందర్ రావు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్,ఎ ఎం సి చైర్మన్ కొండాల



అర్జునారావు, జె ఎస్ సి కన్వీనర్ ఏనుగు తల సూర్యం, వైసీపీ విభాగా ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గురాడి అప్పన్న, పనుకు మోహన్ రావు,పడ్డ నేతాజీ, గోకవలస రాము మజ్జి తిరుపతిరావు,కంటుబోతు గోపి,పైల బోగి రాజు, పోలుబోతు బుడ్డు,సాయి,విషు, అందవరపు రాజు తో పాటు ప్రదీప్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# కష్టాల్లో వున్నా పేద క్రైస్తవ కుటుంబాలను ఆదుకున్న సిరి సహస్ర



చీపురుపల్లి డిసెంబర్ 20(మేజర్ న్యూస్ ):పేద దళిత క్రైస్తవ కుటుంబాలకు క్రిస్టమస్ పండుగ సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ %డ% వై.యస్.ఆర్.సిపి. జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర చేతుల మీదుగా చీపురుపల్లి మండలం వంగపల్లిపేట, చీపురుపల్లి టౌన్ లో గల యస్సీ క్రిస్టియన్ కోలనీ లో వున్న పేద దళిత క్రైస్తవ కుటుంబాలకు క్రిస్టమస్ పండుగ సందర్భంగా నూతన వస్త్రాలు, ఒక నెల కుటుంభానికి సరిపడిన నిత్యావస ఆహారపు సరుకులు బుధవారం పంఫిణి చేశారు.నడవలేని అనారోగ్యం తో బాధపడుతున్న వారిని పరామర్శిస్తూ నూతన వస్త్రాలు అందించారు..మీకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా చిన్న శ్రీను ఇంటికి రావలసినదిగా హామీ ఇచ్చారు . కష్టాలలో ఉన్న పేద కుటుంబ సభ్యులు ఎంతో సంతోషిస్తూ సిరి సహస్ర కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్య క్రమం లో చీపురుపల్లి వై.యస్.ఆర్. సీ.పీ మండల పార్టీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసుల నాయుడు, యం.పి.టీ.సి.దాలియ్య , వై.యస్.ఆర్.సీ. పీ.కార్యకర్త లు చిన్నశ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, రామకృష్ణ, శ్రీనివాస్, జగదీష్,శివ,అభిరామ్ తదితరులు పాల్గొన్నారు

# మూడే మాసాలు ఓపిక పట్టండి...!




**జనమే జగన్‌ను మార్చేస్తారు-బాబుది విజనరీ...జగన్‌ది ప్రిజనరీ-సైకో పోవాలంటే టీడీపీ, జనసేన కలయిక అవసరం-సొంత పేపర్..ఛానల్‌తో మోసాలు-వైసీపీ ప్రభుత్వ తీరుపై లోకేష్ ఆగ్రహం**

**విశాఖపట్నం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్ :** సుదీర్ఘ కాలంగా చేసిన యువగళం పాదయాత్రలో తాను ఎన్నో పాఠాలు నేర్చుకున్నానని, తన బాధ్యతను కూడా గుర్తు చేసిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ స్పష్టం చేశారు. మూడు నెలల ఓపిక పడితే టీడీపీ, జనసేన ప్రభుత్వం వస్తుందని, పోగొట్టుకున్న భూముల్ని తాము వెనక్కి ఇప్పిస్తామని, కోడిగుడ్డు మంత్రి సాక్షిగా ఏపీ నుంచి ఎన్నో పరిశ్రమలు వెనక్కు వెళ్ళిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ కటింగ్ ఫిట్టింగ్ మాస్టర్‌గా దుయ్యబట్టారు. పోలిపల్లి నవశకం సభలో లోకేష్ మాట్లాడుతూ బటన్ నొక్కినట్టే నొక్కి మరో వైపు అన్నీ బాదేస్తారని వైకాపా ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. తెలుగింటి ఆడపడుచుల కష్టాల్ని తీరుస్తామని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాల్ని వివరిస్తూనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిస్తామన్నారు. కేవలం మూడు నెలలు ఓపిక పడితే ఏపీలో అద్భుతాలు చూస్తారని, వచ్చేది టీడీపీ, జనసేన ప్రభుత్వమేనని లోకేష్ స్పష్టం చేశారు. ఉద్యమాల గడ్డ ఉత్తరాంధ్రా అని, విశాఖని అన్ని విధాలా ఆదుకుంటామని, ఇకపై బొమ్మ బ్లాక్ బ్లాస్టరేనని, సీఎం జగన్ దిమ్మ తిరిగిందని, బాబును, తనను చుస్తే జగన్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, జగన్ పని అయిపోయిందని, అందుకే ఎమ్మెల్యేల్ని మార్చేస్తున్నారని ఆరోపించారు. జనం జగన్‌నే మార్చేస్తారని, సైకో జగన్ పోవాలన్నారు. బాబు విజనరీ ఎంతో గొప్పదని, 400మంది వలంటర్లు అండగా నిలబడబట్టే తాను పాదయాత్ర పూర్తి చేయగలిగానన్నారు. బాబుది విజనరీ అయితే జగన్ ది ప్రిజనరీ అని, జగన్ లక్షల కోట్లున్న పేదవాడని, అందుకే ఆయన 10వేల విలువైన చెప్పులు వేసుకుంటారని, రూ. వెయ్యి విలువైన మంచినీళ్లు బాటిల్ తాగుతారని అన్నారు. జగన్ లక్ష కోట్లు లూటీ చేశారని, సొంత పేపర్, చానల్ తో మోసాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ రాష్ట్రంలో ఇబ్బంది పడుతున్న అందర్నీ టీడీపీ ప్రభుత్వం వచ్చాక ఆదుకుంటామన్నారు. జగన్ ఆడుదాం ఆంధ్రా అంటున్నారని, అయితే జనం మాత్రం మాతో మరి ఆటలొద్దు వెళ్లిపో అంటున్నారని లోకేష్ చెప్పారు. జగన్ ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా అని అడిగారు. అధికారులు చట్టాల్ని ఉల్లంఘించవద్దన్నారు.

# లోకేష్ సంకల్ప బలం...అసామాన్యం..!
**ఎంపీ రామ్మోహన్ నాయుడు**

**విశాఖపట్నం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్ :**యువనేత నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభిస్తే వైసీపీ నేతలు మా యువనేత అస్సలు నడవలేరని అప్పట్లో ఎద్దేవా చేశారని, కానీ లోకేష్ తాను అనుకున్నది పూర్తి చేశారని టీడీపీ ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. పోలిపల్లిలోని నవశకం సభలో ఆయన మాట్లాడుతూ మధ్యమధ్యలో కొన్ని సంఘటనల్ని గుర్తు చేసే వీడియోల్ని ప్రదర్శించారు. చిత్తూరు నుంచి విశాఖ వరకు అన్ని ప్రాంతాలు లోకేష్‌ను అక్కున చేర్చుకున్నారన్నారు. లోకేష్ బాబు సంకల్ప బలమే ఆయన్ని ముందుకు అడుగులేశేలా చేసిందన్నారు.

# అంగన్వాడీలు సమ్మె కు పెరుగుతున్న మద్దతు

పరవాడ, డిసెంబర్ 20, మేజర్న్యూస్ :మండల కేంద్రమైన పరవాడ తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేపట్టిన సమ్మె బుధవారం కు 9వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సమ్మెకు మాజీ మంత్రి తెలుగుదేశం సీనియర్ నాయకులు బండారు సత్యనారాయణమూర్తి మద్దతు ప్రకటించి సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను ప్రభుత్వం తాళాలు సచివాలయం సిబ్బంది ద్వారా బద్దలు కొట్టించడం దుర్మార్గమైన చర్య అన్నారు . అంగన్వాడీల న్యాయ సమ్మతమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు .మూడు నెలల్లో తెలుగుదేశం జనసేన ప్రభుత్వం రాబోతుందని అంగన్వాడీల సమస్యలు



తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఏ. సన్యాస అప్పారావు, ఎం అప్పలనాయుడు, వి కొండలరావు, బి తాతారావు పాల్గొన్నారు. సిపిఎం పార్టీ నుండి జిల్లా కార్యదర్శి కే లోకనాథం అంగన్వాడీల సమ్మె శిబిరం వద్దకు వచ్చి మద్దతు ప్రకటించారు .అంగన్వాడీలు చేస్తున్న సమ్మెను ప్రభుత్వం విచ్ఛిన్నం చేసే చర్యలు నిర్మించాలని తాళాలు పగలకొట్టడం ద్వారా ఉద్యమాన్ని ఆపలేరని అంగన్వాడీలు చేస్తున్న పోరాటాన్ని ప్రభుత్వాలు అణిచివేయాలని చూస్తే సాగదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వివి రమణ తదితరులు పాల్గొన్నారు. వైసిపి నాయకులు ముత్యాలంపాలెం సర్పంచ్ ల సంఘం రాష్ట్ర నాయకులు చింతకాయలు ముత్యాలు సంఘీభావాన్ని ప్రకటించారు .దుర్మార్గమైన జగన్మోహన్ రెడ్డి పరిపాలన వలన అన్ని వర్గాలు ఇబ్బందులు పడుతున్నాయని సర్పంచ్ ల సంఘం ఇప్పటికే అనేక పోరాటాల నిర్వహించిందని అయినా ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు. అంగన్వాడీలు చేస్తున్న న్యాయ సమ్మతమైన పోరాటాన్ని ఆయన సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు అనంతరం అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ పరవాడలో భిక్షాటన నిర్వహించారు ప్రభుత్వాలు వేతనాలు పెంపుదల గ్రాడ్యుటి లబ్ధిదారులకు సక్రమమైన నాణ్యమైన సరుకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని భిక్షాటన కార్యక్రమము నిర్వహించారు .ఈ భిక్షాటనకు వివిధ ప్రభుత్వ



అధికారులు, షాపులు, ప్రజలు నుండి ఆదరణ లభించింది .ఈ కార్యక్రమంలో సీఐటియు నాయకులు గనిశెట్టి సత్యనారాయణ,అంగన్వాడీ యూనియన్ నాయకులు సిహెచ్ దేవి, అమ్మాజీ, నీలిమ, కనక, పార్వతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి-అల్లూరి

## సమన్వయంతో మండల అభివృద్ధికి పాటుపడదాం

### సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ ఈశ్వరి.



దుంబ్రిగుడ డిసెంబర్ 20, మేజర్న్యూస్ :- అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి సమన్వయంతో మండల అభివృద్ధికి పాటుపడదామని స్థానిక ఎంపీపీ బి ఈశ్వరి చెప్పారు. కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ ఈశ్వరి అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పని చేద్దామని ఆమె చెప్పారు.కిల్లోగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డ్రైవర్లు రాత్రివేళల్లో అందుబాటులో ఉండక పోవడంతో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని, అందుబాటులో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. గుంటసీమ సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో సమయపాలన పాటించడం లేదని ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు సచివాలయ సిబ్బందిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని, దీనిపై వెంటనే సమాధానం ఇవ్వాలని ఆ పంచాయతీ సర్పంచ్ జి నాగేశ్వరరావు ఎంపిడివోను నిలదీశారు. వివిధ పోలీస్ కేసులు అయినప్పుడు సాల్వెన్సి సర్టిఫికెట్లను ఇవ్వకపోవడంతో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని, ఇకనుంచి సకాలంలో సాల్వెన్సీ జారీచేసే విధంగా చూడాలని సభ్యులు అధికారులను సూచించారు. గ్రామాల్లో ఎటువంటి ప్రభుత్వ కార్యక్రమాలు జరిగినా ప్రజాప్రతినిధులను గౌరవించి ఆహ్వానించాలన్నారు. మండల వ్యాప్తంగా జరిగిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే చెల్లించే విధంగా చూడాలని సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సిహెచ్ జానికమ్మ, ఎంపీడీవో బి ఉషారాణి, తహసిల్దార్ సిహెచ్ నాగమ్మ, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు కేహరి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆదాపై క్షుణ్ణమైన అవగాహన కలిగించాలి

### జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, డిసెంబర్ 20,మేజర్ న్యూస్:విద్యుత్తును పొదుపుగా వాడే చిట్కాలను గూర్చి గ్రామీణ ప్రాంతంలో కూడా పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాలలో ముగింపు సందర్భంగా బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన విద్యుత్ ఆదా అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యుత్ శక్తి అవసరాలు పెరుగుతూ పల్లెలలో కూడా వేగంగా విస్తరించినందున విద్యుత్ పొదుపు చేయడంలో గృహపకరణాల వినియోగంలో గ్రామీణ గృహిణులకు అవగాహన కల్పించాలన్నారు. లఘు పరిశ్రమలు, బోర్లు, వ్యవసాయ పరికరాలు లైన వాటిపై ఉపయోగించే వినియోగదారుల వారీగా ఆయా యంత్రాలను తక్కువ విద్యుత్తు ఖర్చు అయ్యేలా ఏ విధంగా వినియోగించాలో వివరించాలన్నారు. సచివాలయ సిబ్బంది ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుత రోజుల్లో విద్యుత్ ప్రాముఖ్యం గూర్చి భవిష్యత్తు అవసరాలకు, మానవ మనుగడకు విద్యుత్ ఎంత అవసరమో తెలయజేలన్నారు. ఎస్.ఈ. మహేంద్రనాథ్ తో మాట్లాడుతూ విద్యుత్తు ఆదా చేసే బోర్లు యంత్రాల పై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ కూడా ఇస్తున్నదని తెలిపారు. ఏసీలు, ఇస్త్రీ పెట్టెలు, గ్రీజర్ ఫ్రిడ్జ్ ల వాడకంలో విద్యుత్ పొదుపు చేసేందుకు పాటించవలసిన విషయాలను గూర్చి తెలిపారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ సిజిఎం ఓ.సింహాద్రి అనకాపల్లి విద్యుత్ శాఖ ఈఈ రాజశేఖర్, డిఈ సతీష్, పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు కోట్ల రూపాయల వ్యయంతో ఎన్టీఆర్ ఆసుపత్రిలో సీటీ స్కాన్ ఏర్పాటు

### ప్రారంభించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్

అనకాపల్లి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్: స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రిలో అత్యాధునికమైన సీటీ స్కాన్ ను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం ప్రారంభించారు. సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన సీటీ స్కాన్ త్వరలో వినియోగం లోనికి వస్తుంది.ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఈ జిల్లా ఆస్పత్రిలో సీటీ స్కాన్ అందుబాటులో లేకపోవడం వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఈ పరిస్థితిని గమనించిన తాను అదాని ఫౌండేషన్ యాజమాన్యాన్ని సంప్రదించి సీటీ స్కాన్ ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. సీటీ స్కాన్ ఏర్పాటుకు సహకరించిన అదాని యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని చెప్పారు. సుమారు 15, 16 మండలాలకు చెందిన రోగులు ఈ ఆసుపత్రికి వస్తుంటారని వారికి మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని మంత్రి తెలియజేశారు. సీటీ స్కాన్ నిర్వహణకు సంబంధించిన వైద్యులను, సిబ్బందిని కూడా పూర్తిస్థాయిలో నియమిస్తున్నామని ఆయన తెలియజేశారు. అలాగే సుమారు 12 కోట్ల రూపాయల వ్యయంతో ఈ ఆసుపత్రిలో 50 పడకలతో కూడిన క్రిటికల్ కేర్ వార్డును కూడా ఏర్పాటు చేస్తున్నామని, ప్రాథమిక పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఆస్పత్రిలో డాక్టర్లు, నర్సుల సంఖ్యను గణనీయంగా పెంచామని మంత్రి అమర్నాథ్ చెప్పారు. గతంలో ఏ ఆసుపత్రికి మంచి పరీక్షలు నిమిత్తం రోజుకు 400 నుంచి 600 మంది వరకు వచ్చే వారిని, ఇప్పుడు ఎనిమిది వందల నుంచి 1200 మంది వరకు వస్తున్నారని, ఇన్ పేషంట్ల కోసం 200 పడకల వార్డులు పూర్తి సౌకర్యాలతో అందుబాటులో



ఉన్నాయని చెప్పారు.ఇదిలా ఉండగా గత ప్రభుత్వం ఈ ఆసుపత్రితో వ్యాపారం చేసుకుందని, జగన్మోహన్రెడ్డి ప్రభుత్వ అధికారులకు వచ్చిన తర్వాత రోగులకు సేవలు అందించడమే పరమావధిగా పని చేస్తోందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. పేదలకు వైద్యం అందించే విషయంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని, గత ప్రభుత్వం పేదలను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. పేదలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే, పూర్తిస్థాయిలో కోరుకునేంతవరకు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని అమర్నాథ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ రాంమూర్తి, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ విష్ణుమూర్తి, వైసీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, వైసీపీ నాయకులు జాజుల రమేష్ ఎన్టీఆర్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న అంగన్వాడీల ఆందోళన



దేవరాపల్లి, డిసెంబర్ 20 (మేజర్ న్యూస్) : అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలని అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన ఆందోళన కార్యక్రమం బుధవారం నాటికి ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద మండలంలో ఉన్న అంగన్వాడి కార్యకర్తలు నిరసన చేపట్టారు. తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసి, మండల కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలు వినూత్న రీతిలో భిక్షాటన చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి సిఐటియు, సిపిఎం నాయకులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు వరలక్ష్మి, పద్మ, సన్యాసమ్మ,అమ్మాజీ, కోమలి తదితరులు పాల్గొన్నారు.

## 23న అనకాపల్లిలో 'ఈ-కామర్స్, డిజిటల్ వర్తకం, వినియోగదారుల రక్షణ'పై సదస్సు

అనకాపల్లి, డిసెంబర్ 20 మేజర్ న్యూస్: జాతీయ వినియోగదారుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్, అనకాపల్లి మండల కన్సూమర్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శ్రీ గౌరీ గ్రంథాలయంలో ఈ నెల 23న ఉదయం 10 గంటలకు 'ఈ-కామర్స్, డిజిటల్ వర్తకం, వినియోగదారుల రక్షణ' అంశంపై అవగాహన సదస్సు జరగనుందని ఫెడరేషన్ అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ సభ్యురాలు సి. హెచ్.వి.సూర్యభాస్కరమ్ హాజరవుతారని ఆయన చెప్పారు. ఆన్లైన్లో వస్తువులు కొనుగోలు చేసే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమస్యలు ఉత్పన్నమైతే పరిష్కార మార్గాలు, హాల్మార్క్ బంగారు ఆభరణాల స్వచ్ఛత, తూనికల్లో తేడాలు, కొలతల్లో మోసాలు, వినియోగదారుల రక్షణ చట్టం లక్ష్యాలు, ప్రయోజనాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. సదస్సుకు స్వచ్ఛంద సంస్థలు కూడా పాల్గొనవచ్చన్నారు. పూర్తి వివరాలకు 9247166511 నెంబరును సంప్రదించాలని కాండ్రేగుల వెంకటరమణ ఆప్రకటనలో చెప్పారు.

# గోపాలపురంలో వై ఏపీ నీడ్స్ జగన్



అనకాపల్లి రూరల్, డిసెంబర్ 20, మేజర్ న్యూస్: మండలంలోని గోపాలపురం గ్రామ సచివాలయం దగ్గర వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆంధ్రప్రదేశ్ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, మండల వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు పెద్ది శెట్టి గోవింద హాజరై ముందుగా మా నమ్మకం నువ్వే జగనన్న బోర్డు ప్రారంభించి ఆ గ్రామంలో జరిగినటువంటి సంక్షేమ పథకాల ద్వారా ఏ పథకానికి ఎంత ఖర్చు పెట్టారని వివరాలను బోర్డుపై పొందుపరిచి గ్రామ ప్రజలతో జగనే మళ్లీ

### ఇంటింటికి వెళ్లి జగనే మళ్లీ ఎందుకు ముఖ్యమంత్రి అవ్వాలనే కరపత్రాలు పంపిణీ.

ఎందుకు ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రి అవ్వాలని వివరాలను ప్రతి ఒక్కరికి తెలియజేసారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జగనన్న ఇచ్చే పథకాల అమలు తీరును అభినందించారు. సాయంత్రం రామాలయం దగ్గర వైఎస్ఆర్సిపి జెండా ఆవిష్కరించారు. ప్రతి ఒక్క లబ్ధిదారిని ఇంటికి వెళ్లి జగనే మళ్లీ ఎందుకు ముఖ్యమంత్రి అవ్వాలనే కరపత్రాన్ని ఇచ్చి వారి అభిప్రాయాలను తెలుసుకోన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెర్రిపోతుల లక్ష్మి, వైయస్సార్సీపి గ్రామ అధ్యక్షులు కరణం సత్తిబాబు, గొర్లి తాతారావు, వార్డ్ మెంబర్లు గొర్లి రమణ అప్పారావు, శానాపతి రామనాయుడు, జెర్రిపోతుల శంకర్, మండల కోఆప్షన్ సభ్యులు బోండా అప్పలరాజు, పిఏసియస్ డైరెక్టర్ నారపిన్ని ప్రసాద్, అంజిలిన రాజశేఖర్, కొండుపాలెం శ్రీరామ్, మార్కెట్ కమిటీ సభ్యులు మారిపల్లి శోభా, ఎన్ఎస్ లక్ష్మి, పిఓపిఆర్డి కే ధర్మారావు, ఎంఎల్ఓ మణింద్ర, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గ్రామ కార్యదర్శి, గృహసారథులు, గ్రామ ప్రజలు, వార్డు మెంబర్లు, గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## యువగళం ముగింపు సభకు తరలివెళ్లిన తెలుగు తమ్ముళ్లు



దేవరాపల్లి, డిసెంబర్ 20 మేజర్న్యూస్ : యువగళం నవశకం నినాదంతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర ముగింపు సభకు మండలంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.మండల టీడీపీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, కార్యదర్శి శెరకాన సూర్యనారాయణ, ఆధ్వర్యంలో బుధవారం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలపై భారీ ఎత్తున విజయనగరం జిల్లా భోగాపురం మండలం, పోలిపల్లి సభకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చల్లా నానాజీ, బండారు రామారావు, పెంటకోట అప్పలనాయుడు, గొర్లె దేవుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 5న ఓటర్ల జాబితా తుది ప్రచురణ



**అనకాపల్లి, డిసెంబరు 20, మేజర్ న్యూస్:** జనవరి 5వ తేదీన ఓటర్ల జాబితా తుది ప్రచురణ జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుది జాబితా విచారణ తరువాత మరలా దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పట వరకు జరిగిన చేర్పులు మార్పులు తొలగింపులు 90% పైగా పూర్తయ్యాయని చెప్పారు. వచ్చే నెల నుండి ఓటు హక్కు వినియోగించుకోవడంపై పౌరులందరికీ అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. తమకు వచ్చిన 1,03,455 దరఖాస్తులలో 96,002 పరిష్కరించడం జరిగిందన్నారు. ఒకే ఇంటిలో పదికి మించి ఓటర్లు ఉన్న 1822 ఇళ్లకు సంబంధించి 27,206 ఓటర్లకు 16,056 మంది నిజమైన ఓటర్లుగా గుర్తించి 11,150 మంది నుండి దరఖాస్తులను స్వీకరించామనీ వాటిలో 11,114 మంది పేర్లు ఈ.ఆర్. వో. నెట్ లో సవరించడమైందని కేవలం 36 మాత్రమే గుర్తించవలసి ఉందని వెల్లడించారు. జంక్ క్యారెక్టర్లలో 1573 కి 1527 నవీకరించమైనదని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, రాజకీయ పార్టీల ప్రతినిధులు పి. రామకృష్ణ (వైసిపి), పి.నాగేశ్వరరావు (బిజెపి) బి. శ్రీనివాసరావు(టిడిపి), ఎస్విఎ రామచంద్రరావు (బీఎస్పీ), కే.హరినాధ బాబు (ఆప్ ఆద్మీ), ఎన్నికల భాగం పర్యవేక్షకులు లక్ష్మీదేవి, ఎస్,ఏ తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్త విద్యారంగ సమస్యలు పరిష్కారించాలి.

### వసతి గృహాలలో సరైన మౌలిక సదుపాయాలేక ఇబ్బందులు.

### - అఖిల భారత విద్యార్థి సమాఖ్య.

అనకాపల్లి రూరల్, డిసెంబర్ 20, మేజర్ న్యూస్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త విద్యారంగ సమస్యల పరిష్కారణకై చలో కలెక్టరేట్ల లో భాగంగా బుధవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ నాయకులు ధర్నా నిర్వహించి డిఆర్ఓకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి బాబ్జి జీ ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాలలో సమస్యలు విలయతాండం చేస్తున్నాయని అన్నారు. దీనివలన విద్యార్థులు సరైన మౌలిక సదుపాయాలు లేక చదువుకోవడానికి ఇబ్బంది పడే పరిస్థితి ఉందని అన్నారు. అదేవిధంగా సంక్షేమ వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న వార్డెన్, కుక్, కామాటి మొదలగు పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సొంత భవనాలు లేని వసతి గృహాలకు వెంటనే సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాస్మోటిక్, మెస్ ఛార్జీలు పెంచాలని కోరారు. అనకాపల్లి కేంద్రంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల



ఏర్పాటు చేయాలని, పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 తక్షణమే రద్దు చేయాలన్నారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ప్రతి వసతి గృహాలలో మంచాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వియ్యపు రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు జగదీష్, రవి, ప్రకాష్, చరణ్, కౌశిక్, వి జస్వంత్, పవన్, సిహెచ్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెకు కాంగ్రెస్ నాయకుల సంఘం భావం..



వి. మాడుగుల మేజర్ న్యూస్ అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలియజేశారు. బుధవారం మాడుగుల బస్టాండ్ లో సమ్మెలో పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్తలు వద్దకు డిసిసిఅధ్యక్షుడు బొడ్డు శీను నియోజకవర్గ ఇన్చార్జ్ పడాల కొండలరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని వారితో సహా సమ్మెలో బయటయించారు. అంగన్వాడీల సమ్మెకు వారు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడు బొడ్డు శీను మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన కోరికలు ప్రభుత్వం పరిష్కరించాలని కోరరు. ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు కార్యకర్తలు సమ్మె కొనసాగించాలని తమ మద్దతు తప్పక ఉంటుందని శీను అన్నాడు. ఈ కార్యక్రమంలో యేసు రాజు మై చర్ల జగ్గారావు రావు పొట్ట గుప్త బాలి బోయిన అప్పారావు యోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు బుడబండి మండల యువజన ఆర్గనైజర్ ధనంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత చదువులకు జగనన్న విదేశీ విద్యా దీవెన

### జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



**అనకాపల్లి, డిసెంబర్ 20 , మేజర్న్యూస్:** పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు ప్రభుత్వం జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా అవకాశం కల్పిస్తున్నదని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థులు విదేశాల్లో గల టాప్ 50 విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ లేదా ఇతర కోర్సులలో విద్యను అభ్యసించే వారికి శత శాతం ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లాకు చెందిన విద్యార్థులు అమెరికాలో (యూఎస్ఏ) కార్నర్ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ ఇంజినీరింగ్ ఇన్ ఇంజినీరింగ్ మేనేజ్మెంట్ కోర్సు చదువుతున్న సుదీపకు (ఓ బి సి) రూ.13,78, 666/-లు. కజకిస్తాన్ లో అల్ ఫరాబి నేషనల్ యూనివర్సిటీలో చదువుతున్న బొడ్డు దీన రాచెల్ (ఎస్. సి.) కు రూ.6,00,400/-లు మొత్తం రూ.19 లక్షల 79 వేల 068/-ల చెక్కును అందజేశారు. అదేవిధంగా సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీకి తయారవుతున్న మొల్లి మధు పోలి ప్రతాప్, గన్నంరాజు సత్య శివరాం రాజ వంశీ, కొరుప్రోలు సత్య సాయి రాజ్, అమలకంటి కృష్ణ వర్ధన్ లకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున రూ.4 లక్షలు చెక్కును అందజేశారు.అంతకు ముందు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వారు, బీసీ ఎస్సీ ఎస్ టి విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు. జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం మూడవ విడత నిధుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు.

## యువగళం కు సభకు తరలివెళ్ళిన టిడిపి శ్రేణులు



**నక్కపల్లి,డిసెంబర్ 20,మేజర్న్యూస్:**యువగళం పాదయాత్రకు నక్కపల్లి మండలంలోని టిడిపిశ్రేణులు భారీగా తరలి వెళ్ళారు.మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆద్వర్యంలో గ్రామాలనుండి టిడిపి నాయకులు నక్కపల్లి చేరుకొని,ఈ సందర్భంగా వెంకటెష్ మాట్లాతూ యువగళం సభతో వైసిపి వెన్నులో వణుకు పుడుతుం దన్నారు.రాబోయే ఎన్నికల్లోటిడిపి-జనసేన ప్రభుత్వం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కొప్పిశెట్టి బుజ్జి,గింజాల లక్ష్మణరావు,వెలగా శ్రీనివాసరావు,గోసల చినతాతారావు,పిక్కి గంగరాజు,కోదండరావు,రాంబాబు అధిక సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు.

# వైసిపి కార్యకర్తల కుటుంబాలకు ఎమ్మెల్యే కన్నబాబురాజు ఓదార్పు, భరోసా



**మునగపాక, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** మండలంలో మూలపేట, నాగులపల్లి గ్రామాల్లో సమస్యల్లో ఉన్న వైసిపి కార్యకర్తల కుటుంబాలను ఎమ్మెల్యే కన్నబాబురాజు బుధవారం పరామర్శించి ఓదార్చారు. గతంలో సోషల్ మీడియా కన్వీనర్ గా పనిచేస్తూ ఆరోగ్య సమస్యతో బయటికి రాలేని పరిస్థితుల్లో ఇంట్లో ఉన్న మూలపేట గ్రామానికి చెందిన కాండ్రేగుల మురళి నీ పరామర్శించి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి అవసరమైతే తనకు ఫోన్ చేసి సమస్యలు ఉంటే చెప్పాలని ఓదార్చారు. ఇటీవల నాగలాపల్లిలో మరణించిన ఇటుకల రాము కుటుంబాన్ని సందర్శించి ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట డిసిసిబి మాజీ చైర్మన్ తేజ బాబు, ఎంపీపీ మల్ల జయలక్ష్మి, జడ్పిటిసి పెంటకోట సోంబాబు. ఎంపీటీసీలు మల్ల కాశి సురేష్, బి గణేష్, ఎస్ రాము, వైసీపీ మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, బొడ్డేడ లిల్లీ,సింగర్ రాజు, బొడ్డేడ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుకలు

## ఎంపీపీ రామారావు



**గరుగుబిల్లి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మరియు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రములోని దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహముకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. ఆనం తరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పళ్ళు రొట్టెలు పంపిణీ చేయనున్నా మన్నారు. ఉదయం10 గంట లకు నిర్వహించనున్న కార్యక్ర మానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ లు,ఎంపీ టీసీలు, గృహసారథులు గ్రామ సచి వాలయ కన్వీనర్లు కార్య కర్తలు హాజరుకావాలని ఎంపీపీ రామారావు కోరారు.

# నష్టాల్లో పర్యాటక యూనిట్లు :హరిత



**అరకులోయ, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పర్యాటకశాఖ యూనిట్లు నష్టాల్లో ఉన్నట్టు పర్యాటకాభివృద్ధి సంస్థ విశాఖ డివిజనల్ మేనేజర్ కె. హరిత తెలిపారు. స్థానిక పర్యాటక శాఖ హరిత వేలి రిసార్ట్స్ వద్ద ఆమె విలేకరులతో బుధవారం మాట్లాడారు. పర్యాటకశాఖ యూనిట్లలో పనిచేస్తున్న గిరిజన కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విధులను బహిష్కరించి సమ్మెబాట పట్టడంతో యూనిట్లకు నష్టం వాటిల్లిందని ఆమె చెప్పారు. దీంతో పాటు తుఫాను కూడా యూనిట్ల వ్యాపార లావాదేవీలను నష్టపరిచిందన్నారు. గిరిజన కార్మికుల నిరవధిక సమ్మె, తుఫాను ప్రభావంతో పర్యాటకుల రాకపోకలు స్తంభించి పోవడం వల్ల తమశాఖ ఆదాయానికి గండి పడిందని ఆమె తెలిపారు. ముందస్తుగా గదులు బుకింగ్స్ చేసుకున్న పర్యాటకులు తుఫాను, సమ్మె కారణంగా రిజర్వేషన్లను రద్దు చేసుకోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పర్యాటక కేంద్రాల్లో సందర్శకుల తాకిడి తగ్గుముఖం పట్టిందని ఆమె చెప్పారు. పర్యాటకుల రాకపోకలు తగ్గిపోవడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడమేనన్నారు. పర్యాటక సీజన్ అక్టోబర్, నవంబర్ నెలల్లో పర్యాటకశాఖకు ఆశించినంత ఆదాయం రాలేదని, ఈ మేరకు సీజన్ ముగిసేనాటికి ఆదాయం సముపార్జించుకోవడానికి కృషి చేస్తున్నట్టు ఆమె తెలిపారు. మరమ్మత్తులకు గురైన యూనిట్లను అభివృద్ధి చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నట్టు ఆమె తెలిపారు. ఈ మేరకు కార్మికులు రేయింబవళ్లు కష్టపడి పర్యాటక శాఖకు గణనీయంగా ఆదాయం సమకూర్చేలా తమ వంతు కృషి చేయాలని ఆమె సూచించారు. ఇటీవల కాలంలో వెలుగు చూసిన అడపవలస మినీ గుహలను త్వరలో పరిశీలించి వాటి అభివృద్ధికి తగు చర్యలు చేపడతామని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆమె చెప్పారు. పర్యాటక శాఖ యూనిట్లలో వినియోగంలో లేని పలు రకాల పరికరాలను (వస్తువులు) నిబంధనల ప్రకారం వేలం వేసినట్టు ఆమె తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే పురాతన పరికరాలను వేలం వేశామని పర్యాటకాభివృద్ధి సంస్థ విశాఖ డివిజనల్ మేనేజర్ కె.హరిత చెప్పారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# గొలుగొండలో అంగన్వాడీల



**గొలుగొండ, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు గత తొమ్మిది రోజు బుధవారం గొలుగొండలో భిక్షాటన చేశారు. రోడ్డుకు అడ్డంగా బైటాయించి నినాదాలు చేశారు. తక్షణమే తమ డిమాండ్లు పరిష్కరించాలని భారీ ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సభ్యులు ఎం.మంగతాయి, డివిజన్ నాయకురాలు భ్రమరాంబ, అంగన్వాడీలు సత్య, తోకల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# బోర్డ్ సమావేశం లో గళం విప్పిన సర్దార్ లక్ష్మణ్



**మందస, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** గుంటూరు టౌన్ డా.వై.యస్.ఆర్. హార్టికల్చరల్ రీసెర్చ్ సెంటర్ లో గౌరవ వైస్ ఛాన్సలర్ శ్రీ.డా.టి. జానకిరామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 64 వ బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ మీటింగ్ లో బోర్డు మెంబెర్ బత్తిని లక్ష్మణ్ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. బోర్డ్ మీటింగ్ లో వివిధ ప్రధాన అంశాలు పై చర్చలు జరిపారు. అందులో భాగంగానే యూనివర్సిటీ లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలుపై మరియు ఉద్యోగుల డి.ఏ ,పెన్షన్లు ని 203% నుండి 212 % మరియు 34% నుండి 38% పెంచడం కొరకు .ప్రొమోసన్స్ అకాడమిక్ లెవల్ 13ఏ కింద 33 మంది ఉపాధ్యాయులని ఎలిజిబుల్ పరిశీలించడం తో పాటు గత 63 వ బోర్డ్ మీటింగ్ లో తీసికున్న నిర్ణయాల పై చర్చించండ జరిగింది అన్ని సమావేశం లో ఇంకా పెండింగులో ఉన్న పలు అభివృద్ధి పనులుపై స్పందించి త్వరగా పూర్తి చెయ్యాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్ని డా.వై.యస్.ఆర్.ఉద్యాన యూనివర్సిటీ బోర్డ్ మెంబెర్ బత్తిని లక్ష్మణ్ తెలిపారు.

# యువగలం ముగింపు సభకు తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు

## మండల టిడిపి కన్వీనర్ మధు ఆధ్వర్యంలో తరలి వెళ్లిన నాయకులు



**గరుగుబిల్లి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మా జీ మంత్రి వర్యులు నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్ర ముగింపు సభకు మండలం నుండి టిడిపి నాయ కులు బుధవారం తరలి వెళ్లారు. ఈమేరకు భోగాపురం సమీపంలోని పోలిపల్లి వద్ద నిర్వహిస్తున్న యువగలం ముగింపు సభకు కురుపాం నియోజక వర్గం తెలుగుదే శంపార్టీ ఇంచా ర్జ్ తోయక జగదీ శ్వరి,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధు సూదనరావు (మధు)ఆధ్వర్యం లో అధిక సంఖ్యలోమండల తెలుగుదేశం పార్టీనాయకులు యువ గలం పాదయాత్ర ముగిం పు సభకు వాహనాల్లో తరలి వెళ్లారు.ఈమేరకు తెలుగు దే శంపార్టీ నాయకులు మరడాన తవిటినాయుడు,మద్రాపు పురుషోత్తంనాయుడు,అంబటి తవిటినాయుడు,(రాంబాబు) ముదిలిబాబు విజయవాం కుశం,కోట భరత్ కుమార్ (సుమన్) పెద్దింటి పూర్ణచంద్ర రావు,బొచ్చు జగదీష్ ,బోను ధనంజయరావు, మరడాన రామారావు,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంపై



**గొలుగొండ, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం జోగుంపేట గ్రామ పంచాయతీలో బుధవారం ఉపాధి హామీ పథకంపై గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో 29 రకాల పనులు నిమిత్తం 43 లక్షల ఖర్చు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జువ్వల లక్ష్మీ, వైస్ ఎంపిపి జక్కు నాగమణి, వైసిపి అధికార ప్రతినిధి జక్కు అప్పలస్వామినాయుడు, ఈఒపిఆర్డి రఘురాం, ఈఒపిఆర్డి రఘురాం, మాజీ సర్పంచ్ చిటికెల వరహాలబాబు, మాజీ జెడ్పీటీసీ చిట్ల చలపతిరావు, ఏపిఎం మంగ, డిఆర్పి వీరభద్రుడు, డిఆర్పీ గురుమూర్తి, ఇసి రాధిక, టిఎడబ్ల్యూ ప్రసాద్, చైతన్య, వీఆర్పీ పార్వతి, ఉపాధి హామీ సిబ్బంది, వార్డు మెంబర్ చిట్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా మహిళా క్రికెట్ పోటీలు.



విజయనగరం టౌన్ డిసెంబర్ 20(మేజర్ న్యూస్):నగరంలోని మహిళా పార్కులో రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి నేతృత్వంలో నిన్నటి రోజున అంగరంగ వైభవంగా కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా పది జట్లు ఈ క్రీడా పోటీల్లో పాల్గొంటున్నాయి.ఈరోజు కబడ్డీ పోటీలో మహిళలు హోరాహోరీగా తలపడుతున్నారు. ముందుగా క్రీడాకారులు డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణిని పరిచయం చేసుకున్నారు. అనంతరం క్రీడా ప్రాంగణంలో ప్రవేశించిన క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. చరిత్రలో తొలిసారి మహిళా కబడ్డీ పోటీలు నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. మహిళా క్రీడాకారులు ఎంతో నైపుణ్యంతో క్రీడా స్ఫూర్తిని కనపరుస్తున్నారని కొనియాడారు. విజేతలకు రేపటి రోజున మొదటి బహుమతిగా 50 వేలు, రెండో బహుమతిగా 40 వేలు, మూడో బహుమతి గా 30 వేలు, నాలుగో బహుమతిగా 20 వేల రూపాయల తో పాటు, ట్రోఫీలను కూడా బహుకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్లకు కార్పొరేటర్లు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# తొమ్మిదవ రోజుకు చేరుకున్న అంగన్వాడీల సమ్మె

## - 'బిక్షాటన' కార్యక్రమంతో నిరసన
## - సమస్యలు పరిష్కరించేం తవరకు సమ్మెకొన సాగిస్తాం



**గరుగుబిల్లి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** సమస్యలు పరిష్కా రం కోరుతూ అంగన్వాడీ వర్కర్లు మరియు హెల్పర్లు చేప ట్టిన సమ్మె కార్యక్రమం 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బుధవారం అంగన్వాడి వర్కర్లు భిక్షాటన చేస్తూ నిరసన తెలియజేశారు. అనంతరం అంగన్వాడీ ప్రాజెక్ట్ నాయకులు గౌరమ్మ, మద్రాపు సావిత్రి తది తరులు మాట్లాడుతూ అంగ న్వాడీల సమస్యలు పరిష్కారం చేయడం లో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించడం పట్ల నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని విడనాడి అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరి ష్కారం చేయాలని డిమాండ్ చేశారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచా లని, ప్రభుత్వ ఉద్యోగులు మా దిరిగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్ష న్ సౌకర్యం కల్పించాలని ఈసందర్భంగా డిమాండ్ చేశా రు.ప్రభుత్వం ఎన్ని కుట్రలకు పాల్పడి సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నం చేసినా వెనక్కి తగ్గేదేలేదని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో మండ లంలోని అంగన్వాడీలు, హెల్ప ర్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**మాకవరపాలెం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయుల అందరికీ సిపిఎస్ విధానం రద్దు చేసి ఓపిఎస్ విధానంలోకి తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మాకవరపాలెం మండలం ఏపీసిపిఎస్సిఏ ఉపాధ్యాయులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు సూర్యప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణలో ఉపాధ్యాయులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రికి ధన్యవాదములు అని తెలిపారు. పలువు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువగళం సభకు తరలివెళ్లిన నాయకులు



**మాకవరపాలెం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా పోలిపల్లిలో జరగనున్న నారా లోకేష్ యువగళం ముగింపు సభకు మాకవరపాలెం మండలం నుంచి టీడీపీ శ్రేణులు తరలివెళ్లారు. మండలంలోని అన్ని పంచాయతీల నుంచి నాయకులు, కార్యకర్తలు వివిధ వాహనాల్లో బయలుదేరివెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆర్ వై. పాత్రుడు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామనాయుడు, మాజీ జెడ్పిటిసి శేషు కుమార్, మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షుడు చిరంజీవి, టిడిపి పార్టీ రాష్ట్ర యూత్ కార్యదర్శి స్వామి, దుంగలవానిపాలెం సర్పంచ్ వెంకటరమణ పైడిపాల టిడిపి నాయకులు ఎస్.శ్రీను, టిడిపి సీనియర్ నాయకుడు జోగుపాత్రుడు నర్సీపట్నం నియోజకవర్గం మీడియా ఇంచార్జ్ కోసూరు శ్రీను, రావన్నపాలెం మాజీ ఎంపిటిసి లక్ష్మినాయుడు, మండల కమిటీ సభ్యుడు బంతు శ్రీను, సింహాద్రి, శంకరగిరి, లగుడు శ్రీను, మండల టిడిపి కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు

## - బోరుబావుల నిర్మాణానికి శంకుస్థాపన
## - ఎంపీపీ రామారావు,జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు



**గరుగుబిల్లి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు పేదలం ద రికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా త్వరితగతిన పక్కా గృహాలు నిర్మాణంకు చర్యలు చేపట్టాలని మండల పరిషత్ అధ్యక్షులు ఊరికి రామారావు ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నర్సిల్ల బాపూజీ నాయకులు అన్నారు.మండల%శీ%లోనిమరుపెంట పంచాయతీ పరిధిలోని గొల్లవానివలస, పెద్దూరు గ్రామాల్లోని జగనన్న కాలనీల్లో మంచినీటి బోరు బావులు నిర్మాణానికి సంబంధించి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపీపీ రామా రావు,జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వం పక్కాగృహాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. పక్కాగృహాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాల్సి ఉందని మండల గృహనిర్మాణ శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా జగనన్న కాలనీల్లో తాగు నీరు, విద్యుత్, రహదారులు,కాలువలు వంటి మౌలికవసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు, గృహనిర్మాణశాఖ ఏఈ వంగ పందు అఖిల్ నాయుదు వర్క్ ఇన్స్పెక్టర్లు మరిశర్ల భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.

# బిక్షాటన చేసిన అంగన్వాడీ కార్యకర్తలు

## ఆందోళనకు మద్దతుగా 5వ రాష్ట్ర నాయకురాలు ప్రభావతి



**మునగపాక, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** అంగన్వాడ కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న దీక్ష బుధవారం నాటికి తొమ్మిదో రోజుకు చేరుకుంది అంగన్వాడీ కార్యకర్తలు బిక్షాటన చేసి తమ నిరసనను తెలియజేశారు. అంగన్వాడీ కార్యకర్తల ఉద్యమాన్ని తప్పుతోవ పెట్టించే విధంగా తప్పుడు వీడియోలను సోషల్ మీడియాలో పంపించిన వాడ్రాపల్లి మహిళా పోలీస్ పరమేశ్వరి పై అంగన్వాడీ కార్యకర్తలు ఫిర్యాదు చేశారు.

# తలుపు తట్టి సంక్షేమ పథకాలు ఇస్తున్న జగన్ ను మళ్ళీ గెలిపించుకుందాం

## - ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



**రావికమతం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** అర్హులందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేయడంతో పాటు తలుపు తట్టి లబ్ధి అందజేస్తున్న జగన్మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ కోరారు. మండలంలో తోట కూరపాలేం గ్రామంలో బుధవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు అవసరం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా అర్హులందరికీ ఎటువంటి సిఫార్సులు లేకుండా గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసిన వారందరికీ పెన్షన్, రేషన్ కార్డ్, చేయూత ఆసరా, విద్యాదీ వన అమ్మఒడి వసతి దీ వన తదితర పథకాలు మంజూరు చేయడం జగనన్న ఆలోచన అని తెలిపారు సచివాలయ వ్యవస్థ ద్వారా మండల కేంద్రాలకు వెళ్లే అవస్థలు కు చెక్ పెట్టిన ఘనత జగన్ దే అన్నారు అవ్వ తాతలు పెన్షన్ కోసం కాళ్లు ఈడ్చుకుంటూ పంచాయతీ కార్యాలయానికి వెళ్లే బాధ లు తప్పించి ఒకటో తారీకు న తలుపు తట్టి పెన్షన్ ఇస్తున్న వాలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టిన రాష్ట్రం కూడా మనదేనని తెలిపారు . రేషన్ కోసం మహిళలు పడుతున్న ఇక్కట్లు గమనించి ఇంటి వద్దకే రేషన్ పంపిస్తూన్న వ్యవస్థ కూడా దేశములో మరి ఎక్కడా లేదని చెప్పారు . విత్తనాలు ఎరువులు, వ్యవసాయ పనిముట్లు రాయితీలు కోసం మండల కార్యాలయాలకు వెళ్లే అవస్థలు కు చరమగీతం పాడుతూ రైతు భరోసా కేంద్రాలను గ్రామ పరిధిలోని ఏర్పాటుచేసిన ఘనత తమదేనన్నారు. కార్పొరేట్ పాఠశాలలు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్య కోసం ఎన్ని అవాంతరాలు ఎదురైనా విమర్శలు కోర్టు కేసులు కు ఎదురొడ్డి ప్రాథమిక స్థాయి నుంచి ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి విద్య వ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డి దే నన్నారు. వైద్యం కోసం పేదవారు పుస్తెలమ్ముకుంటున్న సంఘటనలకు చలించిన ముఖ్యమంత్రి ఆరోగ్యశ్రీ పథకం విస్తరించడంతోపాటు ఫ్యామిలీ ఫిజీషియన్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు తీసుకొచ్చి గ్రామ పరిధిలోని కార్పొరేట్ వైద్యం అందిస్తున్న పథకం దేశంలో ఆంధ్రప్రదేశ్ లోనే ఉందన్నారు వివిధ ధృవీకరణ పత్రాల కోసం విద్యార్థులు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న వైనం గుర్తించి విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సర్టిఫికెట్లు వాలంటీర్ల చే ఇంటింటికి తిరిగి సేకరించి వాటిని గ్రామ సభలో పంపిణీ చేసి విద్యార్థి పక్షపాతిగా జగన్మోహన్ రెడ్డి నిలిచారన్నారు. భూ సంస్కరణలో భాగంగా టైటిల్ గ్యారెంటీ కార్యక్రమం దేశంలో ఏ రాష్ట్రము అమలు చేయడానికి సాహసించలేదన్నారు ఆంధ్రప్రదేశ్ లో జగన్మోహన్ రెడ్డి మొండిగా జగనన్న భూ రక్ష పేరుతో భూముల రి సర్వేకు శ్రీకారం చుట్టి రైతుల భూవివాదాలకు పులిస్టాప్ పెట్టే సాహసోపేతమైన కార్యక్రమం చేపట్టారనీ కొనియాడారు వీటితోపాటు గత నాలుగున్నర ఏళ్లలో లెక్కకు మించి పరిపాలన లో సంస్కరణ లు తీసుకొచ్చి న జగన్మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకుంటే ఆంధ్రప్రదేశ్ తొందర్లోనే అన్ని రంగాలలో దేశంలో అగ్రస్థానంలో నిలపడమేకాక విద్య వైద్యం ఉపాధి రంగాలలో పరుగులు పెట్టిస్తారనీ హామీ ఇచ్చారు . ప్రతిపక్షాల ప్రలోభాలకు లొంగకుండా వాస్తవాలు గమనించి రానున్న ఎన్నికలలో ఓటర్లు సరైన తీర్పు ఇవ్వాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలరాజు మండల పార్టీ అధ్యక్షులు ముక్కా మహాలక్ష్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కశింకోటలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

## - పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లి బాబు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో
## - కొత్త ఆరోగ్యశ్రీ రికార్డుల పంపిణీ



**కశింకోట, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు కశి%శీ%కోటలో బుధవారం ప్రారంభించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలలో మంత్రి అమర్నాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి పేదలకు బట్టలు పంపిణీ చేశారు. జగన్మోహన్ రెడ్డి మరిన్ని పుట్టినరోజులు జరుపుకొని, ప్రజాపాలనలో మరింత ఖ్యాతి గడించాలని పార్టీ నాయకులు ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలులోకి తీసుకువచ్చిన ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు మంత్రి అమర్నాథ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ కొత్త ఆరోగ్యశ్రీ విధానంలో వైద్య ఖర్చులు 25 లక్షల రూపాయలు వరకు పెంచారు అని తెలియజేశారు. రాష్ట్రంలో 90 శాతం మంది ఆరోగ్యశ్రీని వినియోగించుకుంటున్నారని, మరో ఐదు శాతం మంది ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ప్రభుత్వం వైద్య సదుపాయాలు కల్పిస్తోందని అమర్నాథ్ పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకువచ్చిన చారిత్రాత్మకమైన పథకం ఆరోగ్యశ్రీ అని, దేశంలో మరెక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలోని ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి అమర్నాథ్ సగర్వంగా చెప్పారు. గతంలో 1000 రోగాలకు మాత్రమే ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్స లభించేదని, ఇప్పుడు వీటిని 3500 కు పెంచాలని ఆయన తెలియజేశారు. కరోనా సమయంలో కూడా కోవిడ్ కు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యం అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. అలాగే క్యాన్సర్ వ్యాధి నయం చేసుకోవడానికి గరిష్టంగా 30 లక్షల రూపాయలు ప్రభుత్వం సమకూరుస్తుందని చెప్పారు. కిడ్నీ, హార్ట్, లివర్ మార్పిడికి కూడా ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. ప్రజల ఆరోగ్య విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్న చర్యలను ప్రజలు గుర్తించి ఆయనకు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, ఎంపిపి కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, జడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి,శ్రీనివాసరావు, వైసిపి నాయకులు దంతులూరి దిలీప్ కుమార్,సర్పంచ్ మంత్రి జయ రజనీ,లగిసెట్టి గణేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## యువగళం ముగింపుకు
# తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు



**రావికమతం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** నారా లోకేష్ యువకులం ముగింపు సభకు మండలంలో వివిధ గ్రామాలకు చెందిన తెలుగు తమ్ముళ్లు వాహనాలపై బుధవారం బయలుదేరారు తట్ట బంద కన్నంపేట తదితర గ్రామాల నుంచి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.

## లోకేష్ యువగళం ముగింపు సభకు పద్మనాభం
# మండలం నుండి ఉప్పెనలా వెళ్లిన ప్రజలు
### నాలుగు కిలోమీటర్ల పొడవున సాగిన వాహనాలు



**పద్మనాభం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** బోగాపురం మండలం పోలిపల్లి గ్రామ సమీపంలో బుదవారం టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన టీడీపీ ప్రతినిధి నారా లోకేష్ బాబు యువగళం ముగింపు సభకు పద్మనాభం మండలం నుండి ప్రజలు ఉప్పెనలా తరలివెళ్లరు. సుమారు 15 వేల మంది ప్రజలు ఈ ముగింపు సభకు తరలి వెళ్లినట్లు భీమిలి నియోజకవర్గ ఈ కార్యక్రమ ఇన్చార్జి భీమవరంకి చెందిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు చెప్పారు. వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనపై ప్రజలు నాలుగు సంవత్సరాల పాటు విసుగు చెందారని ఆయన ఆరోపించారు.దీంతో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీని ఓడించడానికి ప్రజలు సిద్దంగా ఉండబట్టే ఈ యువగళం ముగింపు సభకు ఊహించలేని ప్రజలు తరలివెళ్లారని ఆయన అన్నారు.అయితే మధ్యాహ్నం నుండి పద్మనాభం మండలంలో ఉన్న పలు రోడ్లు టీడీపీ జనం, వాహనాలతో నిండి పోయాయి. వైసీపీ ప్రభుత్వం కేసులు పడతారని భయంతో నాలుగున్నర సంవత్సరముల పాటు ప్రజలు బయటకు రాలేదని నాయకులు తెలిపారు. ఇకనుండి ఆ భయం లేదని వారు అన్నారు. అయితే ఈ జనంను చూసిన టీడీపీ నాయకులు ఆశ్చర్యం చెందారు. తాము కూడా ఈ విధంగా ఊహించి లేదని మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ అన్నారు. ఇన్నాళ్లు ఎక్కడ దాగి ఉన్నారేమోగాని ఈ రోజు ఒక్కసారిగా బయటకు రావడంతో స్వాతంత్ర్య వచ్చినట్లైందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దామోదరరావు,మండల టీడీపీ యూత్ అధ్యక్షుడు కాళ్ల సత్యనారాయణ, సర్పంచులు, పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ పార్టీకి సోషల్ మీడియా
# ప్రధాన బలం: ఎమ్మెల్యే శాంతి



**పాతపట్నం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** పాతపట్నం కేంద్రంలో వున్న కేవిఎం ప్లాజాలో పాతపట్నం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులతో సోమవారం ఆత్మీయ సమవేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి హాజరైయ్యారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో గల అనేక సమస్యలు సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న జగనన్న పాదయాత్ర ప్రారంభించి ప్రజలకు చేరువయ్యారని అన్నారు. జగ న్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విధంగా చేరుతున్నాయో వైస్సార్సీపీ సోషల్ మీడియా సభ్యులు ప్రజలకు వివరిస్తున్నారని తెలిపారు. వైస్సార్సీపీ పార్టీకి సోషల్ మీడియా ప్రధాన బలం అని ఎమ్మెల్యే శాంతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్,జె ఎస్ సి కన్వీనర్ ఏనుగు తల సూర్యం, ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ ఎరుకోల వెంకటం˘మణ, రెడ్డి శ్రావణ్ బాబు, హిరమండలం పి ఎ సి ఎస్ అధ్యక్షుడు అందవరపు సురేష్,మద్దు తాతయ్య మాష్టారు, కర్రి లక్ష్మీనారాయణ తో పాటు వైసిపి కార్యకర్త లు, సోషల్ మీడియాలో కోఆర్డినేటర్లు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనహృదయనేతకు జన్మదిన
# శుభాకాంక్షలు తెలిపిన వైసిపి శ్రేనులు



**పాతపట్నం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** జన హృదయ నేత జగనన్న కు పాతపట్నం వైసీపీ శ్రేణులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపా రు. వీరు ఈ మేరకు పాతపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారము ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించి జన్మదిన సందర్భంగా గురువారం జరగబోవు జన్మదిన వేడుకల వివరాలు తెలియజేశారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో పాతపట్నం శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి కి జగనన్న పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో జగనన్న జన్మదిన కేకులు కత్తిరించి వైసీపీ శ్రేణులు తమ అభిమాన నేత జగనన్న జన్మదిన వేడుకలు జరుపుకోవాలని నిర్ణయించారు. అందుకు గాను మండలంలో గల సర్పంచులు ఎంపిటీసీలు ముఖ్య నాయకులు వైసిపి శ్రేణులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు ఎం శ్యామ్ సుందర్ రావు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్,ఎ ఎం సి చైర్మన్ కొండాల అర్జునారావు, జె ఎస్ సి కన్వీనర్ ఏనుగు తల సూర్యం, వైసీపీ విభాగా ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గురాడి అప్పన్న, పనుకు మోహన్ రావు,పడ్డ నేతాజీ, గోకవలస రాము మజ్జి తిరుపతిరావు,కంటుబోతు గోపి,పైల బోగి రాజు, పోలుబోతు బుద్దు,సాయి,విష్ణు, అందవరపు రాజు తో పాటు ప్రదీప్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి ధర్మశ్రీ మనకు రెండు కళ్ళు
### మండల వైఎస్ఆర్సిపి తీర్మానం



**రావికమతం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికలకు చోడవరం నియోజకవర్గం నుంచి ధర్మ శ్రీ ని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని మండల వైఎస్ఆర్సిపి తీర్మానించింది. జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకల కార్యాచరణ కు బుధవారం సమావేశమైన నాయకులు చోడవరం నియోజక వర్గంలో రెండుసార్లు ఎన్నికలలో ఓడిపోయినప్పటికీ వెనక్కు తగ్గకుండా పది సంవత్సరాలు వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు అండగా కరణం ధర్మశ్రీ నిలిచారని గుర్తు చేసుకున్నారు వేరొక నాయకుడు ఇదే అనుభవం ఎదురైతే నియోజకవర్గం వైపు కన్నెత్తి చూసేవారు కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు గత తెలుగుదేశం ప్రభుత్వంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటూ అధికార పార్టీ మోపిన కేసులును దాడులు ను ఎదుర్కొన్నారని నెమరు వేసుకున్నారు. నాలుగున్నరఏళ్లుగా ఎమ్మెల్యేగా మండలంలో అన్ని గ్రామాల కు తారు రోడ్డు లు మంజూరు చేయించారని జలజీవన్ విషయంలో ఇంటింటికి కొళాయిలు వేయించారని గడపగడపకు కార్యక్రమంలో గుర్తించిన పనులు కు నిధులు మంజూరు చేయించారని గుర్తు చేసుకున్నారు ఇ దృష్ట్యా నియోజకవర్గ స్థాయిలో ధర్మశ్రీ రాష్ట్ర స్థాయి లో జగన్ రెడ్డి మనకురెండు కళ్ళు వంటి వారని వీరు ఇరువురు నీ అధికారం లోకి తెచ్చేందుకు సైనికుల వలె పని చేద్దామని తీర్మానించారు.

## ఆకట్టుకున్న మండల స్థాయి విద్య,వైజ్ఞానిక ప్రదర్శిన
### విద్యార్థుల ప్రాజెక్టులపై ఎంపీపీ,జెడ్పీటీసీ ప్రశంసలు



**పద్మనాభం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** మండలంలో మద్దిగ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఆదేశాల మేరకు బుధవారం విద్యార్థులు ఏర్పాటు చేసిన విద్య,వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రజాప్రతినిధులను, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముందుగా ఈ ప్రదర్శనలను ఎంపీపీ కె.రాంబాబు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన సమాజ హితమైన విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలను ఆయనతో పాటు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, పాండ్రంగి పి.ఎ.సి.ఎస్.చైర్మన్ అముజూరి అప్పారావు, పలువురు ఉపాధ్యాయులు పరిశీలించారు. ఒక్కొక్క ప్రాజెక్టు గురించి వారు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆలోచన విధానాలను మెరుగు పర్చుకోవడానికి ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని ఎంపీపీ రాంబాబు చెప్పారు. అయితే ప్రతి ఆరునెలలకు ఒకసారి ఈ ప్రదర్శనలు ఏర్పాటుకు కృషి చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.లు ప్రసూన్న ,సన్యాసిరావు,మాజీ ఎంపిటీసీ శ్రీను,మండల వైసీపీ యూత్ అధ్యక్షుడు బుగత సత్యనారాయణ పాల్గొన్నారు.

## 22న వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ

విజయనగరంబ్యూరో డిసెంబరు 20 :(మేజర్ న్యూస్) గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత నివారణ కోసం పోషకాహారాన్ని అందించే వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా టేక్ హోమ్ రేషన్ కిట్లు జిల్లా వ్యాప్తంగా ఈనెల 22న పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 1372 కేంద్రాల పరిధిలోని 15,076 మంది గర్భిణులు, బాలింతలకు ఈ కిట్లను పంపిణీ చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు సుమారు 9,318 కిట్లను ఆయా మండలాలకు పంపించడం జరిగిందని తెలిపారు. ఆరు మండలాలు మినహా మిగిలిన అన్ని మండలాలు, మున్సిపాలిటీలకు ఇప్పటికే ఈ కిట్లను చేర్చడం జరిగిందని తెలిపారు. మిగిలిన ఆరు మండలాలకు గురువారం నాటికి కిట్లు చేరుకుంటాయని తెలిపారు. ఈ కిట్లను శుక్రవారం ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేస్తారని తెలిపారు. సచివాలయ ఇన్‌ఛార్జిల ఆధ్వర్యంలో, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో పంపిణీ జరుగుతుందని వివరించారు అద్దెభవనాల్లో నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దె విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 2499 అంగన్‌వాడీ కేంద్రాల్లో 1182 కేంద్రాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. వీటికి ఈ ఏడాది నవంబరు నెల వరకు బకాయిలు లేకుండా అద్దె పూర్తిగా చెల్లించేందుకు గానూ రూ.1,20,36,441 విడుదల చేశారు. జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు తెరుచుకొని, యథావిధిగా పిల్లలకు పోషకాహారాన్ని అందించడం జరుగుతోందని తెలిపారు.

# పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఓల ఫోన్ నంబర్లు
### జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



విజయనగరంబ్యూరో డిసెంబర్ 20 :(మేజర్ న్యూస్):ప్రతీ పోలింగ్ స్టేషన్లో బిఎల్ఓ పేరు, ఫోన్ నంబర్లు డిస్‌ప్లే చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఓటర్లు తమ సందేహాలను నివృత్తి చేసుకొనేందుకు ఈ నంబర్లు ఉపయోగపడతాయని అన్నారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై సమీక్షించారు. రాజకీయ పార్టీల అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా వచ్చిన వివిధ దరఖాస్తుల పరిశీలన ఈ నెల 26తో పూర్తి అవుతుందని చెప్పారు. అనంతరం ఓటర్ల జాబితాలను తయారు చేస్తామని చెప్పారు. అయితే ఇప్పుడు కూడా ఓటు నమోదు చేసేందుకు దరఖాస్తులు వస్తున్నాయని, వాటిని జనవరి 5న ఓటర్ల జాబితా ప్రచురించిన తరువాత పరిశీలిస్తామని చెప్పారు. అద్దె ఇళ్లలో ఉండేవారు, వారు ఇళ్లు మారిన తరువాత కూడా వారికి పాత ఇంటినంబరే ఓటర్ల జాబితాలో నమోదై ఉంటే, వాటిని మార్చాలని సూచించారు. మరణించిన వారి పేర్లు, డూప్లికేట్లు లేకుండా ఓటర్ల జాబితాలను రూపొందించేందుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఇఆర్ఓలు వెంకటేశ్వరావు, సుదర్శన దొర, నూకరాజు, సుధారాణి, ఎన్నికల విభాగం సూపరింటిండెంట్ శ్రీకాంత్, సిబ్బందితోపాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు రొంగలి పోతన్న, దయానంద్ తదితరులు పాల్గొన్నా

## సీఎం ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ ప్రకటించాలి




**అరకులోయ, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి చింతపల్లిలో ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ ప్రకటించాలని అల్లూరి సీతారా మరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ డి మాండ్ చేశారు. స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో బుధవారం ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లిలో ఈ నెల 21వ తేదీ గురువారం ముఖ్యమంత్రి పర్యటిస్తున్న సందర్భంగా నిరుద్యోగ సమస్య నిర్మూలనలో భాగంగా ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ ప్రకటించాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఆదివాసులకు శతశాతం ఉద్యోగ అవకాశాలు కల్పించే జీవో నెంబర్3కు చట్టబద్ధత కల్పించే అంశాన్ని కూడా ప్రస్తావించి గిరిజనులకు భరోసానివ్వాలని ఆయన కోరారు. జీవో నెంబర్ 3 రద్దుచేసి సుమారు మూడేళ్లు గడిచినప్పటికీ, ఆజీవో పునరుద్ధరణకు పాలకులు, అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం వల్ల ఉద్యోగ నియామకాల్లో ఆదివాసులకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చింతపల్లి పర్యటనలో ఆదివాసీ స్పెషల్ డిఎస్సి కోసం, జీవో నెంబరు3కు చట్టబద్ధత గురించి ప్రకటించి గిరిజనులపై తమకు ప్రేమ ఉందని ముఖ్యమంత్రి మరోసారి రుజువు చేయాలని పొద్దు. బాలదేవ్ పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల శాఖ నాయకులు జి. బుజ్జిబాబు, జి. రామన్న, కె. సుబ్బారావు పాల్గొన్నారు.

## మద్దిగామంలో ఆనందోత్సవాల మధ్య
# అయ్యప్ప స్వామి తిరువీధి మహోత్సవం

**పద్మనాభం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** మండలంలో మద్దిగ్రామంలో ఎంపీపీ కె.రాంబాబు స్వామి ఆధ్వర్యంలో బుదవారం అయ్యప్ప స్వామి తిరువీధి మహోత్సవంను అయ్యప్ప స్వాములు ఆనందోత్సవాల మధ్య వైభవంగా నిర్వహించారు. అయితే గ్రామంలో పల్లెగెడ్డ వద్ద ఉన్న శ్రీధర్మశాస్త అయ్యప్ప సేవాపీఠంలో నలభై రోజుల పాటు నిరాటకంగా నిర్వహించిన ఉచిత అన్నదాన కార్యక్రమం పూర్తియిన సందర్భంగా ఈ తిరువీధి మహోత్సవంను నిర్వహించినున్నట్లు ఆయన అన్నారు. ముందుగా అయ్యప్ప స్వామికి గురుస్వామి పూజలు చేసారు అనంతరం పూలమాలలతో అలంకరించిన ట్రాక్టరుపై అయ్యప్పస్వామిని వేంచేయించి సేవాపీఠం నుండి గ్రామం గుండా గోస్తనీనది వరకు ఈ ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామికి నదిలో స్నాన్నాభిషేకం నిర్వహించారు. అయితే అయ్యప్ప స్వాములు రంగులు జల్లుకొని నృత్యాలతో, భక్తిగీతాలతో, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఈ ఉత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ యూత్ అధ్యక్షుడు సత్యనారాయణ, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు

# ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం
### - ఆందోళన తింటున్న గణపర్తి గ్రామస్తులు

**మునగపాక, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** గణపతి గ్రామంలో విద్యుత్ స్తంభం మొదలు సివిల్ అవస్థలు చేరి కూలిపోవడం సిద్ధంగా ఉంది. దీంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఎవరు మీద పడిపోతుందో తెలియక భయపడుతున్నారు. ఈ స్తంభాన్ని తొలగించాలని గ్రామానికి చెందిన పెంటకోట కౌశిక్ చరణ్ కుమార్ విద్యుత్ అధికారులు పీరియడ్ చేసిన పట్టించుకోలేదని ఆవేదన చెందుతున్నారు. తక్షణమే ఈ స్తంభం తొలగించి కొత్త స్తంభం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎడగడానికి అవకాశం

విజయనగరం టౌన్ డిసెంబర్ 20(మేజర్ న్యూస్): ఎం.వి.జి.ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ, విజయనగరం నందు భారతీయ విజ్ఞాన మండలి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక మండలి సంయుక్తంగా కౌశల్-2023 పోటీలు బుధవారం కౌశల్ జిల్లా కో-అర్డినేటర్ టి.రాజేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఉప విద్యా శాఖాధికారి బొబ్బిలి, బ్రహ్మాజి పాల్గొన్నారు., విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగటానికి ఈ కార్యక్రమం తోడ్పడుతుంద%అ%నిర్వాహకులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో గౌరవ అతిధులుగా కె.వి.ఎల్. రాజు, కరస్పాన్డెన్ట్ , మాన్సాస్, వై. ఎమ్ . సి. శేఖర్, వైస్ ప్రిన్సిపల్ ఎం.వి.జి.ఆర్. ఇంజనీరింగ్ కాలేజ్, డా. ఎన్.తిరుపతి నాయుడు, ప్రిన్సిపాల్, డైట్. విజయనగరం పాల్గొన్నారు.విద్యార్థులను ఉద్దేశించి స్పూర్తిదాయకమైన ప్రశంగాలను చేశారు. దీనిలో విభ రాష్ట్ర కార్యదర్శి టి. సూర్యనారాయణ వర్మ కౌశల్ రాష్ట్ర కో-అర్డినేటర్ శ్రీ డి. చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆన్ లైన్ ద్వారా ప్రాథమిక క్విజ్ లో 296 ప్రభుత్వ పాఠశాలల నుండి 7200 విద్యార్థులు, పోస్టర్ ప్రదర్శనలో 120 పాఠశాలు పాల్గొన్నాయి. వీటిలో క్విజ్ కు 36 పాఠశాలను ప్రత్యక్ష విధానంలో వీరికి పోటీలను నిర్వహించారు.దీనిలో అంతిమ విజేతలు :

క్విజ్: ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల , నెల్లిమర్ల ద్వితీయ బహుమతి- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డోలపేట

తృతీయ బహుమతి- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చల్లపేట

ప్రత్యేక పోస్టర్ ప్రదర్శన : ప్రథమ బహుమతి - ఆర్. శివాజి, మున్సిపల్ ఉన్నత పాఠశాల, కస్పా.ద్వితీయ బహుమతి- వి. లాస్య మాధురి, ఎమ్.జె.పి.ఎ.పి. , నెల్లిమర్లతృతీయ బహుమతి- ఎ. నాగ మహేశ్, జి.ప.ఉ., గుల్ల సీతా రాంపురంకన్సొలెశన్ బహుమతి- కె. ప్రుధ్వి, జి.ఎమ్.ఆర్.సమ్ముృత ఉన్నత పాఠశాల, విజయనగరం

జనరల్ పోస్టర్ ప్రదర్శన : ప్రథమ బహుమతి %--% టి. దీపిక, జి.ప ఉన్నత పాఠశాల, కొన్డ వెలగాడ ద్వితీయ బహుమతి- ఎస్. తెజస్విని, జి.ప ఉన్నత పాఠశాల, జిన్నాం. తృతీయ బహుమతి- పి. సునీల్, జి.ప ఉన్నత పాఠశాల, తోండ్రంగి కన్సొలెశన్ బహుమతి- పి. ఉదయ శ్రీ, జి.ప. ఉన్నత పాఠశాల, పెదవెమలి జిల్లా స్థాయిలో విజేతలు ఈ నెల 30 వ తేదిన విజయవాడలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు. రాష్ర్ట స్థాయి విజేతలు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదగా బహుమతులు అందుకోనున్నారు

## యువ జర్నలిస్ట్ బంగారు చిట్టికి సత్కారం



నక్కపల్లి(మేజర్ న్యూస్)యస్ రాయవరం మండలం రేవుపోలవరం గ్రామానికి చెందిన యువ జర్నలిస్ట్ బంగారు చిట్టిని న్యూ హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. న్యూ హోప్ పౌండేషన్ 8వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న పలువురిని న్యూ హోప్ పౌండేషన్ చైర్మన్ నాగమల్లేశ్వరి సారధ్యంలో సత్కరించారు.మీడియా రంగంలో ఉంటూ,ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలందిస్తున్న బంగారు చిట్టిని సత్కరించారు.నేటి యవతకు బంగారు చిట్టి ఆదర్శమని అతిథులు అభివర్ణించారు.కార్యక్రమంలో బీజేపి నేత తోట నగేష్,వైసిపి నాయకులు చిక్కాల రామారావు పలువురు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డు
# ద్వారా పేదలకు ఎంతో మేలు
### - ఎమ్మెల్యే కన్నబాబురాజు



**మునగపాక, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** వైయస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డు ద్వారా పేదలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే కన్నబాబు రాజు అన్నారు తిమ్మరాజుపేట గ్రామంలో వైయస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులను బుధవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో కేవలం రెండు లక్షల 50 వేలు మాత్రమే ఆరోగ్యశ్రీ కింద ఆర్థిక సహాయం అందించే వారిని ఆ సహాయాన్ని నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 25 లక్షలకు పెంచాలని తెలిపారు. మూడు వేలకు పైగా వ్యాధులకు ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డు ద్వారా వైద్యం పొందే అవకాశం కలుగుతుందని ఆయన తెలియజేశారు. వైయస్సార్సీపి అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డెర ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా సహాయం పొందడానికి వైద్య సలహాలు పొందడానికి ఆన్లైన్లో కూడా వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమార్ వర్మ, ఎంపీపీ మల్ల జయలక్ష్మి జెడ్పిటిసి పెంటకోట సోంబాబు, సర్పంచ్ బీమిసెట్టి మంగలక్ష్మి ఉపసర్పంచ్ కాండ్రేగుల జగన్, వైసీపీ మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు, మండల సచివాలయ కన్వీనర్ పొలిమేర గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగనే మళ్ళీ ఆంధ్రప్రదేశ్ కి ఎందుకు కావాలి



**జలుమూరు, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** తిమడాం గ్రామ సచివాలయం లో జరిగే కార్యక్రమం లో జగనే ఎందుకు కావాలి ముఖ్య అతిథిగా జలుమూరు మండలం ఎంపీపీ వాన గోపి పాల్గొన్నారు ఈ కార్యక్రమం గురించి వివరిస్తూ తిమడాం, సురవరం, రెండు పంచాయతీ లో ఇప్పటి వరకు 25 రకాల పథకాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వై స్ జగన్ మోహన్ రెడ్డి ఈ గ్రామంలో ప్రవేశపెట్టారు ఈ పథకం క్రింద డి బి టీ ధ్వారా బెనెఫిట్ మొత్తం అమౌంట్ 10,04,65,839 రూపాయలు, అదేవిదంగా నాన్ డి బి టీ ధ్వారా బెనెఫిట్ పొందిన 7 పథకాలు 3,35,04,636 రూపాయలు, డి బి టీ,నాన్ డి బి టీ రెండు కలిపి మొత్తం 4,69,459.45 రూపాయలు ఇన్ని పథకాలు ఇస్తుంటే ఈ రాష్ట్రానికి ఎందుకు మళ్ళీ ముఖ్య మంత్రి చెయ్యకూడదు, కునుకు అలాంటి వ్యక్తినే మన రాష్ట్రనికి ముఖ్యమంత్రిగా చేసుకుందాం అని చెప్పసాగారు ఈ కార్యక్రమనికి ఎంపీపీ వాన గోపి వైస్ ఎంపీపీ తంగి మురళి కృష్ణ, మండల జేసీస్ కన్వీనర్ ధర్మాన జగన్, ఈ ఓ పి ఆర్ డి ఉమామహేశ్వరావు, మండల పీసీసీ అధ్యక్షుడు శేమలరావు, తిమడాం సర్పంచ్ వెలమల సత్యవతి, ఎంపీటీసీ వెలమల ఆసిరినాయుడు, సురవరం సర్పంచ్ వాన రాజులు, లింగనాయుడుపేట సర్పంచ్ ధర్మాన రమణమూర్తి, తిమడాం సచివాలయం సెక్రటరీ రాము,సురవరం సెక్రటరీ బాలకృష్ణ, రావాడ సింహాచలం, వెలమల దొరబాబు, నీలంనాయుడు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, గ్రామ యూత్ ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు,

# పరుగు పందెం విజేతలకు అభినందన



**అరకులోయ, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** ఉమ్మడి విశాఖ జిల్లా క్రాస్ కంట్రి పరుగుపందెం విజేతలకు స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిఫాల్స్, అధ్యాపకులు బుధవారం అభినందించారు. ఈ పరుగు పందెంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చదువుతున్న కిల్లో. ధనలక్ష్మి ప్రథమ స్థానం నిలిచి బంగారు పతకాన్ని సాధించారు. మరో విద్యార్థిని కే శాంతి మూడవ స్థానంలో నిలిచి కాంస్య పతకం గెలుచుకున్నారు. ఈ నేపథ్యంలో కళాశాలల ప్రిన్సిఫాల్స్ డాక్టర్ సిహెచ్. రామకృష్ణ, డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్, వైస్ ప్రిన్సిపల్ పట్టాసి. చలపతిరావు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అప్పారావు, అధ్యాపకులు విద్యార్థినీలను అభినందించి ప్రోత్సహించారు.

## కష్టాల్లో వున్నా పేద క్రైస్తవ
## కుటుంబాలను ఆదుకున్న సిరి సహస్ర



**చీపురుపల్లి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** పేద దళిత క్రైస్తవ కుటుంబాలకు క్రిస్టమస్ పండుగ సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ వై.యస్.ఆర్.సీపీ. జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర చేతుల మీదుగా చీపురుపల్లి మండలం వంగపల్లిపేట, చీపురుపల్లి టౌన్ లో గల యస్సీ క్రిస్టియన్ కోలనీ లో వున్న పేద దళిత క్రైస్తవ కుటుంబాలకు క్రిస్టమస్ పండుగ సందర్భంగా నూతన వస్త్రాలు, ఒక నెల కుటుంభానికి సరిపడిన నిత్యావస ఆహారపు సరుకులు బుధవారం పంఫిణి చేశారు.నడవలేని అనారోగ్యం తో బాధపడుతున్న వారిని పరామర్శిస్తూ నూతన వస్త్రాలు అందించారు..మీకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా చిన్న శ్రీను ఇంటికి రావలసినదిగా హామీ ఇచ్చారు . కష్టాలలో ఉన్న పేద కుటుంబ సభ్యులు ఎంతో సంతోషిస్తూ సిరి సహస్ర కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్య క్రమం లో చీపురుపల్లి వై.యస్.ఆర్. సీ.పీ మండల పార్టీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసుల నాయుడు, యం.పి.టీ.సి.దాలియ్య , వై.యస్.ఆర్.సీ. పీ.కార్యకర్త లు చిన్నశ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, రామకృష్ణ, శ్రీనివాస్, జగదీష్,శివ,అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.